వైఎస్ఆర్
# కడప-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
ఆదివారం 21 జూన్ 2026

## గ్రామాల్లో అక్రమ లేవుట్లను అరికట్టండి

ఎమ్మెల్యే షాజహాన్‌బాషా


సెక్రటరీలతో సమీక్షిస్తున్న ఎమ్మెల్యే

**మదనపల్లె, జూన్ 20 ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాల్లో అక్రమంగా వెలుస్తున్న లేవుట్ల యజమానులకు నోటీసులు జారీ చేసి క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. శనివారం మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో గ్రామ పంచాయితీ సెక్రటరీలతో ఎమ్మెల్యే సమీక్షించారు. పంచాయితీలలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి అభివృద్ధిని వేగవంతం చేయాలన్నారు. అక్రమ లేవుట్లను క్రమబద్ధీకరించి గ్రామ పంచాయితీలకు నిధులు తీసుకువచ్చి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు. నీటి ఎద్దడి ఉన్న గ్రామాల్లో నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. ప్రధానంగా పారిశుద్ధ్యంపై ఫిర్యాదులు రాకుండా చూసే బాద్యత సెక్రటరీలదే అన్నారు. గ్రామాల వారీగా సెక్రటరీలతో ఎమ్మెల్యే సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ తాజ్‌మస్రూన్, ఇంజనీర్లు, గ్రామ పంచాయితీ సెక్రటరీలు పాల్గొన్నారు.

## నీట్ పరీక్ష కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పీలు



**కడప, జూన్ 20 ప్రభాతవార్త** జిల్లాలోని కడప, ప్రొద్దుటూరు పట్టణాల్లోని పలు పరీక్ష కేంద్రాల్లో ఆదివారం నిర్వహించనున్న నీట్ పరీక్ష నిర్వహణకు సంబంధించి ఏర్పాట్లను శనివారం జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ తోకలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రాల్లో భద్రతా ఏర్పాట్లు, అభ్యర్థుల ప్రవేశంనిష్క్రమణ విధానం, సీసీ కెమెరాల పనితీరు, విద్యుత్ సరఫరా, తాగునీటి సౌకర్యం, వైద్య సహాయం, అత్యవసర పరిస్థితుల నిర్వహణ తదితర అంశాలను కలెక్టర్ తనిఖీ చేశారు. పరీక్ష నిర్వహణకు సంబంధించిన జాతీయ పరీక్షా సంస్థ (ఎన్‌టీఏ) మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద భద్రతా చర్యలను మరింత పటిష్టం చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. పరీక్షా కేంద్రాల పరిశీలనలో భాగంగా ప్రొద్దుటూరులోని వైవియూ పరిధిలోని వైఎస్ఆర్ ఇంజినీరింగ్ కళాశాల, అనిబిసెంట్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలు, కడపలోని ఎస్‌కేఆర్ అండ్ ఎస్‌కేఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, ప్రభుత్వ పురుషుల కళాశాలలను పరిశీలించారు. నీట్ పరీక్ష నిర్వహణలో ఎలాంటి లోపాలకు తావులేకుండా అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి స్పష్టం చేశారు.

# జనసంద్రంగా మారిన రాయచోటి





**రాయచోటి జూన్ 20 ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన సంక్షేమ విజయోత్సవ సభకు రాయచోటి పట్టణం జన సందోహం పసుపు మయంగా మారింది. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన సంక్షేమ విజయోత్సవ సభకు రాయచోటి తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ, యువజన, క్రీడా శాఖ మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి భారీ బైక్ ర్యాలీతో ఘనంగా బయలుదేరి రాయచోటి పట్టణంలోని సాయి శుభ కళ్యాణమండపం వరకు ర్యాలీని కొనసాగించారు. ర్యాలీలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. సభలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ దార్శనిక నాయకుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, నారా లోకేష్ బాబు ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమం వైపు వేగంగా పయనిస్తోందని అన్నారు. రెండేళ్లలోనే అభివృద్ధికి కొత్త దిశను చూపుతూ సంక్షేమాన్ని ప్రతి ఇంటికి చేర్చిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందని పేర్కొన్నారు. రాయచోటి నియోజకవర్గంలో గత రెండేళ్లలో ప్రతి రంగంలో విశేష పురోగతి సాధించామని మంత్రి తెలిపారు. సూపర్ సిక్స్ హామీల అమలుతో పాటు యువత, మహిళలు, రైతులు, పేదల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలను నాయకులుగా తీర్చిదిద్దుతానని, పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ విజయోత్సవ సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త, అభిమానులకు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయచోటి నియోజకవర్గ అబ్జర్వర్ అన్నా అనిత యాదవ్ గారు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

### వ్యవసాయమే గ్రామీణ వ్యవస్థకు
## వెన్నెముక రైతు

**సంక్షేమానికి ఎన్డీఏ అధిక ప్రాధాన్యత**
**టిడిపి అసెంబ్లీ ఇన్చార్జ్ జగన్మోహన్ రాజు**


అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో మాట్లాడుతున్న జగన్మోహన్ రాజు

**రాజంపేట, జూన్ 20, ప్రభాతవార్త :** వ్యవసాయమే గ్రామీణ వ్యవస్థకు వెన్నెముక అని, అందుకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నాయని రాజంపేట టిడిపి అసెంబ్లీ ఇన్చార్జ్ జగన్మోహన్ రాజు అన్నారు. శనివారం మందపల్లె గ్రామం లో అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ కార్యక్రమానికి వ్యవసాయ శాఖ అధికారులు పార్టీ ము ఖ్య నాయకులతో కలిసి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా రాజంపేట నియోజకవర్గ వ్యాప్తం గా 18.66 కోట రూపాయల నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగినది చెక్కును ఆవిష్కరిం చారు. ఆయన మాట్లాడుతూ రైతుల అభివృద్ధి సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం అన్నారు. చెయ్యే రు ప్రగతి తోరణం కింద అన్నమయ్య ప్రాజెక్టు పరిసర 6 గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపిస్తామ న్నారు. అన్నమయ్య ప్రాజెక్టు బాధితులను ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. రైతుల కష్టాలను గుర్తించి, వారి సమస్యలను దూరం చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. సూపర్ సిక్స్ హామీలలో భాగంగా ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయంగా ప్రతి ఏటా ఆర్థిక చేయూతను అందిస్తుం దన్నారు. ప్రతి నీటి చుక్కను సద్వినియోగం చేసుకుంటూ వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఇన్చార్జ్ ఏడీ మల్లికార్జున, బిటీఏమ్ సుబ్రహ్మణ్యం, ఎంపీడీవో వరప్రసాద్, రాష్ట్ర డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్ రాజు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ సుబ్బ నరసయ్య నాయుడు, వైస్ ఛైర్మన్ చెంగల్ రాయుడు, మాజీ రాష్ట్ర కార్యదర్శి ఇడిమడకల కుమార్, సింగల్ విండో డైరెక్టర్లు పరుశురాం నాయుడు, రెడ్డి శేఖర్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఎద్దుల సాగర్, మందపల్లె మాజీ సర్పంచ్ కసిరాజు, కొండపల్లి నాగరాజు, జట్టి గిరిధర్, మునగాల కమలాకర్, పసుపులేటి చంద్రశేఖర్, అరుణాచలం, తదితరులు పాల్గొన్నారు.

## రైతు సౌకర్యార్థం అన్నదాత సుఖీభవ

ఎమ్మెల్యే షాజహాన్‌బాషా


మెగాచెక్కును అందజేస్తున్న దృశ్యం

**నిమ్మనపల్లె, జూన్ 20 ప్రభాతవార్త :** రైతుల సౌకర్యార్థం అన్నదాత సుఖీభవ పథకం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టి సంవత్సరానికి మూడు విడతలుగా రూ.20వేలు ప్రతి రైతుకు అందేటట్లు చేయడం శోచనీయమని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా అన్నారు. నిమ్మనపల్లె మండలంలోని పివిఆర్ కళ్యాణ మండపంలో శనివారం జరిగిన అన్నదాత సుఖీభవ మెగా చెక్కును ఆయన రైతులకు, వ్యవసాయ అధికారులచే అందజేశారు. రాయితీ వేరుశెనగ కాయలను రైతులకు పంపిణీ చేశారు. నియోజకవర్గంలో 1907మంది రైతులకు రూ.13.25కోట్లు నిధుల చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో మదనపల్లె మార్కెట్‌యార్డు ఛైర్మెన్ జంగాల శివరామ్, వ్యవసాయ అధికారులు శివనారాయణ, నవీన్, మంజుల, జాఫర్, హార్టికల్చర్ అధికారి ఈశ్వర్‌ప్రసాద్‌రెడ్డి, టిడిపి నాయకులు రాజన్న, రమణ, ఆర్‌జె.వెంకటేష్, సుధాకర్‌రావు, సుధాకర్, భారీ సంఖ్యలో టిడిపి అభిమానులు పాల్గొన్నారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

అంతర్జాతీయ యోగా దినోత్సవానికి కడప సిద్ధం..
కార్యక్రమంను విజయ వంతం చేయండి
జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి..

**కడప, జూన్ 20 ప్రభాతవార్త** యోగా ద్వారా సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చునని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న "యోగాంధ్ర క్యాంపెయిన్2026 కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేసేందుకు విస్తృత ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించు కొని జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవానికి జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని తెలిపారు. .జూన్ 21 న హాకీ గ్రౌండ్ మున్సిపల్ స్టేడియం, కడప లో అంతర్జాతీయ యోగా దినోత్సవ ప్రధాన వేడుక నిర్వహణ ఉ.6 గం.ల నుండి ఉ.7 గం.ల వరకు కలదన్నారు.. ప్రజలందరూ భాగస్వాములు అయి ఈ కార్యక్రమంను విజయ వంతం చేయలన్నారు. ప్రపంచవ్యాప్తంగా "యోగా" ఆరోగ్య సంరక్షణలో కీలక పాత్ర పోషిస్తోందని, నేటి వేగవంతమైన జీవనశైలిలో ఒత్తిడి, ఆందోళన, మధుమేహం, రక్తపోటు వంటి సమస్యలకు "యోగా" ఒక దివ్య ఔషధంగా.. సమర్థవంతమైన పరిష్కారాన్నిస్తుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల ద్వారా యోగా గొప్పతనాన్ని ప్రజలకు చేర వేయడంతో పాటు, ఆరోగ్యకర జీవన విధానాన్ని అలవాటు చేసే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. యోగాతో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని యోగ కేవలం వ్యాయామం మాత్రమే కాదని.. శరీరం, మనస్సు, ఆత్మ మధ్య సమతుల్యతను నెలకొల్పే భారతీయ ఋషుల ఆరోగ్య జ్ఞానం నుండి ఉద్భవించిన అమూల్య సంపద అన్నారు. యోగా మన దిన చర్యలో భాగం అయితే.. కలిగే లాభాలను కూడా ఆయన తెలిపారు. యోగాంధ్ర కార్యక్రమాల్లో పాల్గొనే ప్రతి ఒక్కరూ నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. గ్రామ, వార్డు స్థాయిలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలందరినీ యోగాభ్యాసం వైపు మళ్లించాలనికూడా జిల్లా కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవము సందర్భంగా నిర్వహించే ప్రధాన వేడుక"ను విజయవంతం చేయాలన్నారు . ప్రతి కుటుంబం దైనందిన జీవితంలో యోగా ను భాగంగా మార్చుకోవాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. యోగాంధ్ర క్యాంపెయిన్ ద్వారా జిల్లాలో లక్షలాది మందికి యోగా చేరువై, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి బాటలు పడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. "ప్రతి ఇంట్లో యోగా.. ప్రతి మనిషికి ఆరోగ్యం" అనే లక్ష్యం తో ఈ కార్యక్రమం ను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజలకు పిలుపునిచ్చారు.

## జూన్‌లో వికసించిన " మే " పుష్పం...!



**చౌడేపల్లి, జూన్ 20 ప్రభాతవార్త** మే పుష్పం వికసించి అందరినీ ఆకట్టుకొంటోం ది. సాధారణంగా మే పూయాల్సిన పుష్పం జూన్‌లో పూయడంతో అందరూ ఆశ్చర్యంగా చూసారు. స్థానిక శబరీష్ పెట్రోల్ ఫిల్లింగ్ స్టేషన్ పూ ల తోట సము దాయం అరుదుగా కనిపించే మే పుష్పం మాసం వెళ్ళినా వికసించి ఆ దారిన వెళ్ళే వారిని ఆకర్షిస్తోంది.

### జల్ జీవన్ మిషన్ పనులు
## సత్వరం చేపట్టాలి

ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి


కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, తదితరులు

**ప్రొద్దుటూరు అర్బన్, జూన్ 20 ప్రభాతవార్త** మండల పరిధిలోని హౌసింగ్ బోర్డు కాలనీలో ఉన్న ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో శనివారం ఎమ్మెల్యే నంద్యాల వరద రాజుల రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జల్ జీవన్ మిషన్ కింద మంజూరైన రూ.6 కోట్ల తాగునీటి పనులను వెంటనే ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఆవాస్ ప్లస్ పథకం కింద ప్రతిపాదించిన 3,200 గృహాల మంజూరుకు చర్యలు వేగవంతం చేయాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో స్మార్ట్ కిచెన్ విధానాన్ని అమలు చేయాలని, అమృత్‌నగర్ ఉర్దూ పాఠశాలకు నూతన భవనం నిర్మాణం కోసం స్థలాన్ని గుర్తించాలని కోరారు. లింగాపురం తాళ్లమాపురం మార్గంలో విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించడంతో పాటు, మైలవరం కాలువ కింద మంజూరైన పనులకు సంబంధించిన పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి సంబంధిత అధికారులకు సూచించారు. సమావేశంలో ఎంపీడీఓ సూర్యనారాయణ రెడ్డి, తహసీల్దార్ ఉదయ భాస్కర్ రాజు, మండల అధ్యక్షుడు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### రైతాంగానికి అండగా అన్నదాత
## సుఖీభవ పీఎం కిసాన్

ప్రభుత్వ విప్ మరియు జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి



**జమ్మలమడుగు, జూన్ 20, ప్రభాతవార్త:** రైతాంగానికి అండగా అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకాలు నిలుస్తున్నాయని ప్రభుత్వ విప్ మరియు జమ్మలమడుగు శాసనసభ్యులు సి.ఆదినారాయణరెడ్డి తెలిపారు. అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ నిధులు విడుదల కార్యక్రమంలో భాగంగా జమ్మలమడుగు ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి విచ్చేసి వర్చువల్ విధానంలో సీఎం కార్యక్రమాన్ని వీక్షించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సాగుభూమి ఉండి అర్హత కలిగిన ప్రతి రైతు కుటుంబానికి అటవీ భూమి సాగుదారు రైతు కుటుంబాలకు అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం రూ.14000, పీఎం కిసాన్ కింద కేంద్ర ప్రభుత్వం రూ.6వేలు వెరసి ఏడాదికి రూ.20వేలు ఆర్థిక సాయం అందజేస్తున్నదన్నారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 2,14,830 మంది రైతులకు అన్నదాత సుఖీభవ పథకం నిధులు రూ.107.42 కోట్లు, 1,91,664 మంది రైతులకు పీఎం కిసాన్ పథకం నిధులు రూ.38.33 కోట్లు జమ అయ్యాయన్నారు. ఈ రెండు పథకాల ద్వారా రూ.145.75 కోట్లు లబ్ధి రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా రవాణా వ్యవస్థను మెరుగుపరిచేందుకు కొత్తగా 64 తారు రోడ్ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేశామని ఇవి గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల మధ్య అనుసంధానాన్ని మెరుగుపరుస్తాయన్నారు. పశువులకు 1962 టోల్ ఫ్రీ ద్వారా విస్తృతంగా వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. అన్ని పంటలకు కనీస మద్దతు ధరను పెంచామని జిల్లాను హార్టికల్చర్ హబ్‌గా మార్చేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం, పెన్షన్లు, సూర్య ఘర్, ఎస్సీ, ఎస్టీలకు ఉచిత విద్యుత్తు, ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతున్నదన్నారు. భూపేష్‌రెడ్డి మాట్లాడుతూ సూపర్ సిక్స్‌లో భాగంగా గత ఏడాది ప్రతి అన్నదాత అకౌంట్‌లో రూ.20వేలు వేయడం జరిగిందని 2026-27 ఏడాదికి పీఎం కిసాన్ కింద రూ.2వేలు, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రూ.5వేలు అందజేయడం జరుగుతున్నదని తెలిపారు. దేశ ప్రధాని మోదీ సహకారంతో రాష్ట్ర సీఎం నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని మనం చేపట్టడం జరిగిందన్నారు. అనంతరం జిల్లా వ్యవసాయ శాఖాధికారి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

### స్వచ్ఛ పులివెందులకు ప్రతి ఒక్కరూ
## సహకరించాలి

**మున్సిపల్ కమిషనర్ మునికుమార్**


పరిసరాలు శుభ్రం చేస్తున్న దృశ్యం

**పులివెందుల, జూన్ 20, ప్రభాతవార్త :** స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర-2026 కార్యక్రమంలో భాగంగా ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే స్వచ్ఛత కార్యక్రమాన్ని పులివెందుల పట్టణంలో శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక రంగనాథ స్వామి ఆలయ ఆవరణలో మున్సిపల్ కమిషనర్ మునికుమార్ ఆధ్వర్యంలో పారిశుధ్య పనులు చేపట్టి పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి, పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన అధికారులు, సిబ్బంది, ప్రజలతో "స్వచ్ఛ పులివెందుల ప్రతిజ్ఞ" చేయించారు. పట్టణ పరిశుభ్రతను కాపాడడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, స్వచ్ఛ పులివెం దుల లక్ష్య సాధనకు ప్రజలు సహకారం అందించాలని కమిషనర్ మునికుమార్ కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ భాషా, మాజీ పట్టణ అధ్యక్షులు టీడీపీ నాయకులు మద్దూరి వెంకట్రామిరెడ్డి, నల్లగారి భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిశుభ్రత అనేది కేవలం అధికారుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో పురపాలక శాఖ అధికారులు, సచివాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### రైతులకు పారదర్శకంగా
## ఎరువుల పంపిణీ చేయాలి

రైతు సేవా కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్



**సంబేపల్లి, జూన్ 20: ప్రభాతవార్త** రైతు సేవ కేంద్రాలతో పారదర్శకంగా రైతులకు ఎరువుల పంపి ణీ చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సంబంధిత అధికా రులను ఆదేశించారు. శనివారం సంబేపల్లి మండలం దేవపట్ల గ్రామంలో ని రైతు సేవా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సందర్శించి రైతులకు అందిస్తున్న సేవలు, ఎరువుల పంపిణీ విధానాన్ని పరిశీలిం చారు. ఈ సందర్భంగా కేంద్రంలో నిర్వహిస్తున్న రికార్డులను పరిశీ లించారు. గ్రామంలో మొత్తం సాగుభూమి విస్తీర్ణం, సాగులో ఉన్న పంటలు, అవసరమైన యూరియా పరిమాణం, కేంద్రంలో ఉన్న స్టాకు, పంపిణీ విధానం తదితర అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులు ఎరువుల కోసం ఇబ్బందులు పడకుండా అవసరమైన సమాచారం ముందుగానే అందించడంతో పాటు పంటల వారీగా అవసరాలను అంచనా వేసి సరఫరా చేయాల ని ఆదేశించారు. రైతులకు సకాలంలో ఎరువులు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం వివిధ అంశాలలో పళ్ళు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సునీల్ కుమార్, రైతు సేవ కేంద్రం సిబ్బంది, మండల వ్యవసాయ అధికారి కిషోర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ మద్యం కేసు నిందితులు జయచంద్రారెడ్డి, గిరిధర్‌లను విచారించిన ఎక్సైజ్ పోలీసులు



**మదనపల్లెక్రైం, జూన్ 20, ప్రభాతవార్త:** నకిలీ మద్యం తయారీ కేసులో నిందితులుగా ఉన్న ఎ17 జయచంద్రారెడ్డి, ఎ18 గిరిధర్‌లను ఎక్సైజ్ పోలీసులు శనివారం సుదీర్ఘంగా విచారించారు. మదనపల్లెలోని ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయంలో ఈ విచారణ ప్రక్రియ కొనసాగింది. ఈ కేసులో నిందితులపై జూలై 31 వరకు ఎటువంటి కఠిన చర్యలు తీసుకోవద్దని సుప్రీంకోర్టు స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో, ఎక్సైజ్ పోలీసులు చట్టపరమైన నిబంధనలను అనుసరిస్తూ వారిని కేవలం స్టేషన్‌కు పిలిపించి, నకిలీ మద్యం కేసుకు సంబంధించిన పలు కీలక వివరాలను అడిగి తెలుసుకున్నారు. విచారణ అనంతరం ఎక్సైజ్ అధికారులు మీడియాతో మాట్లాడుతూ కేసు దర్యాప్తులో భాగంగా తాము అడిగిన ప్రశ్నలకు నిందితులు సమాధానాలు ఇచ్చారని తెలిపారు. అంతేకాకుండా, దర్యాప్తు నిమిత్తం పోలీసులు ఏ సమయంలో పిలిచినా తమ ఎదుట హాజరు కావడానికి నిందితులిద్దరూ అంగీకరించినట్లు అధికారులు స్పష్టం చేశారు. ఈ కేసులో మరిన్ని వివరాలు సేకరించేందుకు దర్యాప్తు ముమ్మరంగా సాగుతోందని వారు పేర్కొన్నారు. ఈ నకిలీ మద్యం కేసులో 33 మంది నిందితులుగా ఉండగా వారిలో 31 మందిని ఇప్పటికి అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. జయచంద్రారెడ్డి, గిరిధర్‌లను అరెస్టు చూపాల్సి ఉంది.

## ఆస్తులు లాక్కొని రోడ్డున పడేశాడు

### వృద్ధురాలి కన్నీటి పర్యంతం



మదనపల్లెక్రైం, జూన్ 20 ప్రభాతవార్త. వృద్ధాప్యంలో కంటికి రెప్పలా కాపాడాల్సిన కుమారుడే, తన వద్ద ఉన్న ఆస్తి పాస్తులు లాక్కొని నడిరోడ్డుపై వదిలేశాడని మదనపల్లె పట్టణ పరిధిలోని నీరుగట్టువారి పల్లికి చెందిన సాలమ్మ (70) ఆరోపించింది. శనివారం మదనపల్లె ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడుతూ వృద్ధాప్యంలో తనకు అండగా ఉంటాడనే నమ్మకంతో తన వద్ద ఉన్న నగదు, బంగారం, ఆస్తుల ను కుమారుడు కప్పల రామచంద్రకు ఇవ్వటం జరిగిందన్నారు. అయితే, అవన్నీ చేతికి రాగానే రామచంద్ర, తనను పట్టించుకోవడం మానేసి, పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ దూరం పెట్టాడన్నారు. కన్న ప్రేమతో కొడుకును నమ్మినందుకు తనను అనాథను చేశాడని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వయసులో నేను ఎలా బతకాలో తెలియటం లేదన్నారు. అధికారులే స్పందించి తనకు న్యాయం చేయాలని ఆమె కన్నీటి పర్యంతమయ్యారు.

## పత్రాలు లేకపోయినా కబ్జాకు యత్నం

### బాధితుల ఆవేదన




మదనపల్లె క్రైం, జూన్ 20 ప్రభాతవార్త. కురబలకోట మండలం అంగళ్లు పంచాయతీ పరిధిలోని సర్వే నంబర్ 638 పార్ట్‌లో కొనుగోలు చేసిన ప్లాట్లను కొందరు అక్రమంగా ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తున్నారని, తమకు న్యాయం చేయాలని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం బాధితులు మదనపల్లి ప్రెస్ క్లబ్ లో విలేకరులతో మాట్లాడుతూ అంగళ్లు గ్రామానికి చెందిన సర్వే నంబర్ 638లో 2021 సంవత్సరంలో మదనపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్ చేయించుకుని, గత ఆరేళ్లుగా ఆ ప్లాట్లను తమ స్వాధీనంలో ఉంచుకున్నామన్నారు. ప్లాట్ల కొనుగోలు సమయంలో మధ్యవర్తిగా వ్యవహరించిన సి.ఎమ్. రెడ్డి బ్రతికున్నంత కాలం ఎవరూ ఈ భూమి జోలికి రాలేదని, ఇటీవల ఆయన చనిపోవడంతో కొందరు హక్కులేని వ్యక్తులు, భూకబ్జాదారులు ప్లాట్లలోకి చొరబడి సరిహద్దు రాళ్లను తొలగిస్తూ ఆస్తి నష్టం కలిగిస్తున్నారని బాధితులు ఆరోపించారు. ఈ వివాదంపై గతంలోనే ముదివేడు పోలీసులకు ఫిర్యాదు చేయగా, ఇరువర్గాలను అవతలి వర్గానికి చెందిన ఎస్. మహబూబ్ బాషా (బాబు) ఎలాంటి పత్రాలు చూపించలేదన్నారు. ఈ పరిశీలనలో ఎస్. మహబూబ్ బాషా (బాబు), ఎస్. సయ్యద్ బాషా పూర్వీకులు ఈ భూములను 1969 కంటే ముందే అమ్మేసినట్లు తేలిందన్నారు. ఈ భూ వివాదంలో తులసీదర్ నాయుడు అనే వ్యక్తికి ఎలాంటి సంబంధం లేదని, ఆయనకు సంబంధించిన భూములు ఇందులో ఏవీ లేవని బాధితులు స్పష్టం చేశారు.

## జీవో77ను వెంటనే రద్దు చేయాలి

### ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కె. మాధవ్



పీలేరు, జూన్ 20 ప్రభాతవార్త : రాష్ట్రంలోని పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77ను ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ అన్నమయ్య జిల్లా కార్యదర్శి కె. మాధవ్ డిమాండ్ చేశారు. పీలేరు నియోజకవర్గ ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానికంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఉన్నత విద్యను అభ్యసించాలనే లక్ష్యంతో ఉన్న విద్యార్థులకు ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయని అన్నారు. డిగ్రీ విద్యను పూర్తి చేసిన అనంతరం పీజీ కోర్సులు చదవాలనుకునే పేద, మధ్యతరగతి విద్యార్థులు ఆర్థిక భారం కారణంగా ఉన్నత విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో యువగళం పాదయాత్ర సందర్భంగా ప్రస్తుత ప్రభుత్వ నాయకులు జీవో77ను రద్దు చేసి పీజీ విద్యను ఉచితంగా అందిస్తామని విద్యార్థులకు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఉన్నత విద్యను అందరికీ అందుబాటులోకి తీసుకురావాలంటే జీవో77ను వెంటనే రద్దు చేసి, పీజీ విద్యార్థులకు పూర్తి స్థాయిలో ఫీజు రీయింబర్స్‌మెంట్ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్యను హక్కుగా గుర్తించి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పీలేరు నియోజకవర్గ నాయకులు వేలాయుధం, మొహమ్మద్, శ్రీధర్నాయక్, ఆదిత్యానాయక్, చరణ్ తేజ,కె వంశీ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యత

### డాక్టర్ షణ్ముఖ



తంబళ్లపల్లె జూన్ 20 ప్రభాతవార్త : గురుకులంలోని విద్యార్థులు వ్యక్తిగత పారిశుద్ధం పాటించి వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోసువారిపల్లి పీహెచ్సీ డాక్టర్ షణ్ముఖ సూచించారు. శనివారం ఎస్టి గురుకులంలో వైద్య శిబిరం నిర్వహించి విద్యార్థులకు హిమగ్లోబిన్ తో పాటు పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పారిశుధ్యంతో పాటు తరగతి గదులు, పాఠశాల ఆవరణం పరిశుభ్రంగా ఉంచుకోవాలని,తాగునీరు కాచి వడబోసి తాగాలని తరచూ ఆరోగ్య సమస్యలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దగ్గు, జలుబులకు మందులు పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో గురుకుల ప్రిన్సిపాల్ వెంకటరమణ నాయక్, హెల్త్ అసిస్టెంట్ కృష్ణనాయక్, వైద్య, గురుకుల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## సత్యబండపై ప్రమాణాల జోరు



చౌడేపల్లి, జూన్ 20, ప్రభాతవార్త: సత్య ప్రమాణాలకు పేరుగాంచిన రాజనాబండపై శనివారం ప్రమాణాల జోరు కొనసాగింది. రాష్ట్రంతోపాటు ఇతర రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో కక్షిదారులు తరలి రావడంతో బండపై రద్దీ కనిపించింది. ప్రధానార్చకుడు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో శ్రీలక్ష్మీ నరసింహస్వామి, క్షేత్ర పాలకుడు ప్రసన్న అంజనేయస్వాములకు విశేష పూజలు నిర్వహించారు. పలమనేరు, మదనపల్లి, నిమ్మనపల్లి, మామడుగు, కర్ణాటక తదితర ప్రాంతాల నుంచి అనుమానితులు, సొమ్ము పోగొట్టుకొన్నవారు వచ్చారు. కొందరు ప్రమాణాలు చేయగా మరికొందరు వాయిదా వేసుకొని వెళ్లారు. టిటిడి అధికారులు, ఆలయ అధికార, అర్చక, సిబ్బంది భక్తులకు సేవలందించారు. టిటిడి ఆధ్వర్యంలో భక్తులకు ఉచిత ప్రసాద వినియోగం జరిగింది.

## స్వచ్ఛ ఆంధ్రా-స్వర్ణ ఆంధ్రా కార్యక్రమంలో విద్యార్థుల ర్యాలీ

రామసముద్రం జూన్ 20 ప్రభాతవార్త

స్వచ్ఛ ఆంధ్రా-స్వర్ణ ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా శనివారం రామసముద్రం జెడ్పీ హైస్కూల్ విద్యార్థులతో ఎంపీడీవో లతీఫ్ ఖాన్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక హైస్కూల్ నుంచి దిగువపేట పెట్రోల్ బంకు వరకు విద్యార్థులు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను కూడా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అభివృద్ధి అధికారి ముని స్వామి నాయక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వేణుమాధవునికి ఫల పంచామృతాభిషేకం



చౌడేపల్లి, జూన్ 20, ప్రభాతవార్త: స్థానిక రుక్మిణీ, సత్యభామా సమేత వేణుగోపాలస్వామికి ఫల పంచామృతా భిషేకానికి శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకుడు వశిష్టాచార్యులు, వేదపండితుల సమక్షంలో అల యం నందు పలు కార్యక్రమాలు జరి గాయి. ఈ సందర్భంగా ఆలయాన్ని రుక్మిణీ, సత్యభామా సమేత వేణుగోపాల స్వామిలను వివిధ రకాల పూలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. భక్తులకు పవిత్ర తీర్థ ప్రసాదాలందించారు.

## దైనందిన జీవితంలో యోగ ఒక భాగం



గాలివీడు. జూన్ 20, ప్రభాతవార్త : 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని ముందస్తు యోగ ఉత్సవంలో భాగంగా ఈరోజు స్థానిక శ్రీ రవిచంద్ర సీబీఎస్ఈ స్కూల్ నందు యోగ ప్రోటోకాల్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం షింటో ఇమ్మాన్యుయేల్, సైజ్ థామస్‌లు మాట్లాడుతూ ప్రస్తుత జీవన విధానం బట్టి దైనందిన జీవితంలో యోగ ఒక తప్పనిసరి అవసరం అని పిల్లలకు ఇది మరీ ముఖ్యం అని వివరించారు. యోగా ప్రతినిత్యం సాధన చేయడం ద్వారా మనకు రోగనిరోధకశక్తి పెరగడమే గాక శారీరక, మానసిక, సామాజిక, ఆధ్యాత్మిక ఆరోగ్యం మెరుగవుతుందని అందుకు యోగా ఒక ప్రివెంటివ్ మెడిసిన్ వలే పనిచేస్తుందని ఆయన తెలిపారు. అనంతరం యోగా మాస్టర్ ఆంజనేయులు ఆధ్వర్యంలో పిల్లలు వివిధ రకాల యోగాసనాలు, ప్రాణాయామం సాధన చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ లీజా జాయ్ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## సర్ ప్రక్రియలో అప్రమత్తంగా ఉండండి

### వైకాపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్



మదనపల్లె, జూన్ 20 ప్రభాతవార్త : నియోజకవర్గంలో జరుగుతున్న ఓటర్ల జాబితా సవరణలో వైకాపా బిఎల్‌ఏలు అప్రమత్తంగా ఉండాలని నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్ తెలిపారు. శనివారం నియోజకవర్గంలో ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్ ప్రక్రియలో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అర్హులైన ప్రతి ఓటరు జాబితా నుంచి తొలిగిపోకుండా కాపాడే లక్ష్యంతో వైకాపా బిఎల్‌ఏలు పనిచేయాలన్నారు. బూత్‌లెవల్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఓటర్లకు మ్యాపింగ్ ప్రక్రియ, అవసరమైన పత్రాలు, నమోదు విధానాలపై అవగాహన కల్పించాలన్నారు. ప్రతి అర్హత కలిగిన ఓటర్ తనపేరు ఓటర్ల జాబితాలో సక్రమంగా నమోదై ఉందోలేదో నిర్ధారించుకోవాలన్నారు. ప్రజాస్వామ్యానికి మూలస్థంభమైన ఓటుహక్కును కాపాడుకోవడంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఓటర్లకు ఎలాంటి సమస్యలు ఎదురైనా వైఎస్ఆర్ సిపి తరపున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర మేధావుల పోరం కార్యదర్శి వివిఎస్.రెడ్డి, రఘునాథ్‌రెడ్డి, ఎంపిపి వెంకటరమణారెడ్డి, కన్వీనర్ కేశవరెడ్డి, భాస్కర్‌గౌడ్, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కొత్త హరిజనవాడలో మంచినీటి సమస్య పరిష్కారం


మంచినీటి సమస్య పరిష్కారంలో అధికారులు

కలికిరి, జూన్ 20, ప్రభాతవార్త: మండలంలోని మర్రికుంట పల్లె పంచాయతీ కొత్త హరిజనవాడలో అధికారుల చొరవతో మంచినీటి సమస్య పరిష్కారం అయ్యింది. హరిజనవాడ గ్రామంలో మంచినీటి సమస్య పరిష్కారానికి ప్రభుత్వ నిధులతో రక్షిత మంచినీటి బోరు వేయడం జరిగింది. గ్రామంలో ఉన్న రక్షిత మంచినీటి బోర్లలో మంచినీరు అడుగంటిపోవడంతో గ్రామంలో మంచినీటి సమస్య తలెత్తింది. దీంతో గతంలో వేసిన బోరుకు మోటారు ఏర్పాటు చేసి మంచినీటి సమస్య పరిష్కరించాలని మాజీ సర్పంచ్ ఎ.రెడ్డిరామ్, గ్రామస్థులు పీలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డికి విన్నవించడం జరిగింది. ఈ సమస్యపై ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ నిషాంత్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లడంతో కలెక్టరు స్పందించి ఎస్‌డీఎస్ గ్రాంట్ కింద నిధులు రూ.1.10లక్షలు మంజూరు చేయడం జరిగింది. ఆ నిధులతో ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ శైలేంద్ర, ఎంపీడీవో భానుమూర్తిరావు, మర్రికుంటపల్లె పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ వినయ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వేణుగోపాల్‌రెడ్డిలు గ్రామంలోని రక్షిత మంచినీటి బోరుకు కొత్త మోటారు, స్టాటర్, కేబుల్ ఏర్పాటు చేసి రక్షిత మంచినీటి బోరు ప్రారంభించారు. దీంతో గ్రామంలో మంచినీటి సమస్య పరిష్కారం అయ్యింది. మాజీ సర్పంచ్ ఎ.రెడ్డిరామ్, గ్రామస్థులు ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌రెడ్డికి, మండల స్థాయి అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గంగాదేవి, ఇంజినీర్ అసిస్టెంట్ అశోక్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం విజయవంతం



కలికిరి, జూన్ 20, ప్రభాతవార్త: కలికిరిలో జరిగిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం అన్నమయ్య జిల్లా డీపీవో రాధమ్మ పర్యవేక్షణలో విజయవంతమైంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీలో ప్రత్యేక అధికారులు, పీడీవోల ఆధ్వర్యంలో ర్యాలీ, ప్రతిజ్ఞను చేయించి ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా రోడ్లు, ప్రభుత్వ భవనాలు తదితర ప్రభుత్వ ఆస్తుల దగ్గర చెత్త తదితర ప్లాస్టిక్ వస్తువుల వాడకంపై ప్రజలకు అవగాహన కల్పించారు. తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసే విధానాన్ని తదితర విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ అభివృద్ధి అధికారి అశోక్, ఎంపీడీవో భానుమూర్తిరావు, డిప్యూటీ ఎంపీడీవో మహ్మద్ రియాజుద్దీన్, వినయకుమార్ ఎస్‌జీ, ఏఈ ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజినీర్ వేణగోపాల్‌రెడ్డి, మండల స్వచ్ఛభారత్ మిషన్ రీసోర్సు కోఆర్డినేటర్ శంకర్, సచివాలయ సిబ్బంది, ఉపాధి ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది తదితర మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థినికి 130వ ర్యాంకు



సుండుపల్లె, జూన్ 20,ప్రభాతవార్త : సుండుపల్లె ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని షేక్.ఇక్ర రాష్ట్రవ్యాప్తంగా మైనార్టీ విద్యార్థులకు ఏపీ స్టేట్ వాక్ఫ్ బోర్డు నిర్వహించిన టాలెంట్ టెస్ట్ చక్కని ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో 130 ర్యాంకు సాధించి తిరుపతిలోని నారాయణ కళాశాలలో ఉచిత ఇంటర్మీడియట్ కోర్సు కు ఎన్నిక కావడం జరిగింది. రెండు సంవత్సరాలు ఇంటర్ పూర్తిగా ఉచితంగా ప్రభుత్వం తరపున అంది స్తారు రాష్ట్ర స్థాయికి ఎన్నికైన విద్యార్థినికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి నాగార్జున, ఉపాధ్యాయులు హరి కుమార్, విజయ్ కుమార్డే, వల నాయక్, శంకర్ నాయక్, నాగేంద్రబాబు,విశ్వనాథ, వెంకటరమణ మరియు పాఠశాల సిబ్బంది అందరూ అభినందనలు తెలియజేశారు.

## స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రతో పట్టణం పరిశుభ్రం

### జాయింట్ కలెక్టర్, ఎమ్మెల్యే షాజహాన్‌బాషాలు



మదనపల్లె, జూన్ 20, ప్రభాతవార్త : స్వర్ణాంధ్ర-స్వచ్ఛంధ్ర కార్యక్రమంతో పట్టణమంతా పరిశుభ్రమై ప్రజలు ఆరోగ్యవంతులుగా ఉండాలని జాయింట్ కలెక్టర్ శివనారాయణ శర్మ, ఎమ్మెల్యే షాజహాన్‌బాషాలు తెలిపారు. శనివారం మున్సిపల్ కార్యాలయం నుండి బెంగుళూరు బస్టాండు వరకు జాయింట్ కలెక్టర్, ఎమ్మెల్యే, మున్సిపల్ కమిషనర్ ప్రమీల, సిబ్బంది, విద్యార్థులతో కలిసి ప్రజలకు అవగాహన కల్పించేందుకు బెంగుళూరు బస్టాండు వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు పట్టణంలో ఆపరేషన్ క్లీన్‌స్విప్ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. వచ్చే నాలుగు వారాలకు ప్రత్యేక కార్యచరణం ప్రణాళిక రూపొందించి అమలు చేయనున్నట్లు తెలిపారు. విజిటబుల్ క్లీనెస్ లక్ష్యంగా కార్యక్రమాలు చేపడుతున్నామని, మున్సిపల్ సిబ్బంది, జిల్లా యంత్రాంగం, ప్రజలందరి భాగస్వామ్యంత పరిశుభ్రమైన పట్టణంగా మదనపల్లెను తీర్చి దిద్దాలని తెలిపారు. చెత్తనిర్వహణపై ప్రజల్లో అవగాహన కల్పించి భాధ్యతగా పనిచేయాలన్నారు. రోజువారి వ్యర్థాలు, రోజువారి చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేస్తూ బాధ్యతారహితంగా వ్యవహరించే షాపులు, హోటళ్ళు, గృహయజమానులకు ముందుగా అవగాహన కల్పించి హెచ్చరికలు జారీ చేస్తామన్నారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్‌ను డ్రైయింగ్ మోడల్ లో అమలు చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమిళ, ఆర్ఓ.పల్లవి, డిఈ శ్రావణి, ఏఈలు రవీంద్రనాయక్, క్రిష్ణవేణి, సిబ్బంది పాల్గొన్నారు.

## చెంబకూరు ప్రయోగశాల పరిశుభ్రత నిర్లక్ష్యం

### ల్యాబ్ టెక్నీషియన్ ఆరోపణలు



రామసముద్రం జూన్ 20 ప్రభాతవార్త : రామసముద్రం మండలంలోని చెంబకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రయోగశాల పరిశుభ్రతను నిర్లక్ష్యం చేస్తున్నారని ల్యాబ్ టెక్నీషియన్ టి. నాగేంద్రబాబు ఆరోపించారు. గత 25 రోజులుగా ప్రయోగశాలను శుభ్రం చేయకపోవడంతో తీవ్ర దుర్వాసన వ్యాపిస్తోందని తెలిపారు. ప్రయోగశాలను శుభ్రం చేయాలని, అలాగే ప్రయోగశాలకు కేటాయించిన టాబ్లెట్‌ను జారీ చేయాలని మెడికల్ ఆఫీసర్, డీడీఓ డా.బి.నాగరాజ్‌కు లిఖితపూర్వకంగా విజ్ఞప్తి చేసినట్లు పేర్కొన్నారు. అయితే, ఈ నెల 18న తాను ప్రయోగశాలలో విధులు నిర్వహిస్తుండగా ఎలాంటి కారణం లేకుండా డా. నాగరాజ్ తనను అసభ్యకరమైన పదజాలంతో దూషించారని ఆరోపించారు. శనివారం ప్రయోగశాల గది తలుపు తెరిచి లోపలికి వెళ్లిన సమయంలో తీవ్రమైన దుర్వాసన కారణంగా తాను స్పృహ కోల్పోయినట్లు తెలిపారు. తాను మధుమేహం, అధిక రక్తపోటుతో బాధపడుతున్నానని, మూత్రనాళాల కలుషితంతో ఏర్పడిన ఇన్‌ఫెక్షన్ కారణంగా ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నట్లు చెప్పారు. తన తప్పు ఏమీ లేకపోయినా, డా. బి. నాగరాజ్ ఉద్దేశపూర్వకంగా అటెండెన్స్ రిజిస్టర్‌లో తనకు వ్యతిరేకంగా వ్యాఖ్యలు నమోదు చేశారని నాగేంద్రబాబు ఆరోపించారు. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

## బడికి పోదాం- భవిష్యత్తు నిర్మించుకుందాం విద్యా జాగృతి ఉద్యమం విజయవంతం




ప్రొద్దుటూరు అర్బన్, జూన్ 20, ప్రభాతవార్త: మూవ్‌మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ (ఎంపీజే) ఆధ్వర్యం లో జూన్ 11 నుండి జూన్ 20 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన "బడికి పోదాం - భవిష్యత్తు నిర్మించుకుందాం" విద్యా జాగృతి ఉద్య మం విజయవంతంగా ముగిసింది. ముగింపు సందర్భంగా విలేకరుల సమావేశంలో ఎంపీజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ సలీం మాట్లాడుతు ఈ సందర్భంగ విద్య ప్రతి బాల బాలికకు ప్రాథమిక హక్కు అని, సమాజ అభివృద్ధికి విద్యే ప్రధాన పునాది అని పేర్కొన్నారు. పేదరికం, అవగాహన లోపం, ఇతర సామాజిక కారణాల వల్ల ఏ ఒక్క విద్యార్థి కూడా విద్యకు దూరం కాకూడదని అన్నారు. పది రోజుల పాటు నిర్వహించిన ఈ ఉద్యమంలో గ్రామాలు, పట్టణాల్లో అవగాహన కార్యక్రమాలు, తల్లిదండ్రులతో సమావేశాలు, విద్యార్థుల నమోదు ప్రోత్సాహ కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. పాఠశాలలకు దూరంగా ఉన్న పిల్లలను గుర్తించి తిరిగి బడిలో చేర్పించేందుకు కార్యకర్తలు విశేష కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీజే జిల్లా అధ్యక్షుడు జాకిర్ ఉమ్రి , పట్టణ అధ్యక్షులు హుస్సేన్ బాష ,సభ్యులు ముక్తార్,గౌస్ లాజం, అల్లాబకాష్ పాల్గొన్నారు.

## మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు రూ.10,000 విలువైన నోట్‌బుక్స్ విరాళం : ఎంఈఓ



పీలేరు జూన్ 20 ప్రభాతవార్త: కె.వి పల్లి మండలం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జి.కొ త్తపల్లిలో విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పాటుగా గ్రామానికి చెందిన దాతలు సూర్యనారాయణ రెడ్డి, యల్లారెడ్డి కలిసి రూ.10,000 విలువైన నోట్‌బుక్స్‌ను పాఠశాలకు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు భోజనపు చంద్రశేఖర్ మాట్లాడుతూ దాతల సేవాభావాన్ని అభినందిస్తూ, విద్యార్థుల విద్యకు వారు అందించిన సహాయం ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. మండల విద్యాశాఖాధికారి రెడ్డి బాష మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయని ఉచితంగా యూనిఫామ్, టెక్స్ట్ బుక్స్, షూ ,మధ్యాహ్న భోజనం అందిస్తున్నారని దానికి తోడు దాతలు రాతపుస్తకాలు ఇవ్వడం ఆనందం దాయకమని పేర్కొన్నారు. విద్యార్థులు నోట్‌బుక్స్‌ను ఆనందంగా స్వీకరించి దాతలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయులు మోడెం చెంగళ రాయుడు , ఉపాధ్యాయురాలు బేబి ప్రసన్న లక్ష్మీ, పాఠశాల నిర్వహణ కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## జ్ఞానాంబిక డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో స్వచ్ఛ సర్వేక్షణ



మదనపల్లె క్రైమ్, జూన్ 20, ప్రభాతవార్త: పరిశుభ్రమైన సమాజ నిర్మాణంలో విద్యార్థులు, ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని మదనపల్లి పట్టణంలోని శ్రీ జ్ఞానాంబిక డిగ్రీ కళాశాల (ఆటోనమస్) కరస్పాండెంట్ గురు ప్రసాద్ పేర్కొన్నారు. భారత ప్రభుత్వ గృహనిర్మాణ మరియు పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడుతున్న స్వచ్ఛ సర్వేక్షణ 2026 కార్యక్రమంలో భాగంగా, శనివారం కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో పట్టణంలో ప్రత్యేక పారిశుధ్య, అవగాహన ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ గురుప్రసాద్ మాట్లాడుతూ, దేశాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ సర్వేక్షణను చేపట్టిందన్నారు. వీధులు, పార్కులు, బస్ స్టాండ్లు, మార్కెట్లు, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల పరిసరాలను స్వచ్ఛంగా ఉంచుకోవడం మనందరి బాధ్యతని గుర్తుచేశారు. విద్యార్థులు చూపిన సామాజిక సేవా భావాన్ని, ఉత్సాహాన్ని ప్రత్యేకంగా అభినందించింది. సమాజ శ్రేయస్సు కోరి చేపట్టే ఇటువంటి మరిన్ని సేవా కార్యక్రమాలు భవిష్యత్తులోనూ కళాశాల తరఫున కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్‌ఎస్. రామాదేవి గారు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు దేవేంద్ర నాయక్ .బి, మేఘవర్ధన్ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## టి. బి. అంతం మా భాధ్యత

### డిప్యూటీ హెచ్. ఈ. ఓ. మహమ్మద్ రఫీ



వాల్మీకిపురం జూన్ 20 ప్రభాతవార్త: టి. బి. (క్షయ)వ్యాధి సోకకుండా, రాకుండా ప్రతీ పౌరుడిని సంరక్షించి కాపాడటం మా భాద్యత అని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ అన్నారు. మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర మరియు 104సేవ లలో భాగంగా మూరెవ్నాడ్ల పల్లి కి హాజరైన ప్రజలకు టి. బి వ్యాధి, అతిసార వ్యాధి, మలేరియా వ్యతిరేక మాసోత్సవాలు, పల్స్ పోలియో పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ మాట్లాడుచు టి. బి. ముక్త్ భారత్ కార్యక్రమం లో ముందుగా ప్రతీ ఒక్కరూ అనగా నిర్దేశించిన వారు 60సంవత్సరాల పై బడిన వారు, షుగర్ ఉన్న వారు, పౌష్టికాహార లోపంతో బలహీనంగా ఉన్నవారు, పొగ, ఆల్కహాల్ త్రాగువారు, మంచానికే పరిమితమై బాగాలేని వారు, కిడ్నీ, క్యాన్సర్ రోగులు, గతంలో టి. బి. వచ్చి నయం అయినవారు, ప్రస్తుతం టి. బి. చికిత్స లో ఉన్న రోగుల కాంటాక్ట్స్, గర్భవతులు, తప్పనిసరిగా గళ్ళ పరీక్షలు చేయించుకుని ఒకవేళ టి. బి. నిర్ధారణ ఐతే ఆరు నెలల పాటు ఉచితంగా చికిత్స ఇవ్వడం జరుగుతుంది అన్నారు. పై తెలుపబడిన కేటగిరి వారు తప్పకుండ పరీక్షలు చేయించుకుని లబ్ది పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ, ఎమ్.ఎల్.హెచ్. పి. పుష్పావతి, ఏ. ఎన్. ఎమ్. అనసూయ, ఆశాకార్యకర్తలు సుబ్బలక్ష్మి, శ్యామల, రమాదేవి, 104సిబ్బంది కేశవ, ఆయేష,ప్రజలు పాల్గొన్నారు.

## సోలార్ విద్యుత్ వినియోగంపై అవగాహన పెంచాలి

### డిఈ గంగాధరం



తంబళ్లపల్లె జూన్ 20 ప్రభాతవార్త : ప్రధాని సూర్యఘర్ సోలార్ విద్యుత్ వినియోగం తద్వారా వారికి లభించే లబ్ధిపై ప్రజల్లో అవగాహన పెంచాలని విద్యుత్ శాఖ డి.ఈ. గంగాధరం సూచించారు. శనివారం ఆయన మండలంలోని కుక్కరాజుపల్లి, కోటకొండ, రేణుమాకులపల్లెలో ఎస్సీలకు ఉచితంగా ఏర్పాటుచేసిన రూఫ్ టాప్ సోలార్ యూనిట్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తంచేశారు. భవిష్యత్తులో సోలార్ విద్యుత్తు ద్వారా బిల్లులు చెల్లించే పని లేకుండా లబ్ధిదారునికేఆదాయ లబ్ధి చేకూరే విషయాన్ని విస్తృత పరచాలన్నారు. అనంతరం పలు విద్యుత్ సబ్ స్టేషన్లను తనిఖీ చేసి విద్యుత్ సరఫరా వేళలు, సిబ్బంది పనితీరు పై ఆరా తీశారు. వర్షాకాలంలో విద్యుత్ అంతరాయాలు లేకుండా ట్రీ కటింగ్ చేపట్టి రైతులకు 9 గంటలకు విద్యుత్తు అందించాలన్నారు. ఆయన వెంట ఏడి గోవిందరెడ్డి, ఏఈ సురేంద్ర, లైన్ ఇన్స్పెక్టర్ లు భాస్కర్, నాగరాజు, లైన్మెన్ శంకర్, ఏఎల్ఎంలు, జేఎల్ఎంలు, సిబ్బంది పాల్గొన్నారు.

## అర్బన్ సీఐని కలిసిన బిస్మిల్లా ఆటోయూనియన్ నాయకులు



పీలేరు జూన్ 20 ప్రభాతవార్త: పీలేరు అర్బన్ పోలీస్ స్టేషన్ కు కొత్తగా వచ్చిన అర్బన్ సిఐ వెంకటేశ్వర్లను ఐఎన్ టి యు సి రాష్ట్ర కార్యదర్శి షేక్ బోదేషావలి ఆధ్వర్యంలో ఆటో యూనియన్ నాయకులు శనివారం సీఐని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పూల మాలతో సత్కరించారు. ఈ సందర్భంగా బోదేశావల్లి పీలేరులో ఆటో సమస్యలపై సిఐకి విన్నవించారు. సమస్య విన్న సిఐ వెంకటేశ్వర్లు ఆటోచోదకులు తప్పకుండా వాహన పత్రాలు కలిగిఉండాలని మద్యం సేవించి వాహనాలు నడపరాదని, వాహనాలు నడిపేటప్పుడు రోడ్డు నిబంధనలు సమయమనం పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆటోయూనియన్ అధ్యక్షులు అక్తార్ ఇబ్రహీం, ఉపాధ్యక్షులు పట్నం వేణు, హరినాథ్ బాలాజీ, యువలాయర్లు మధుసాహమ్మద్, రఫీ సాయి, జలీల్ సాబ్ ఎల్లయ్య హరిబాబు మీసాల శీను, శంకర నాయక్, వెంకటరమణ ఏటీఎం తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ పట్టాను పొందిన తిప్పలూరు ఉమామహేశ్వరి



కడప. జూన్ 20 ప్రభాతవార్త: కడపలోని కేఎస్ఆర్ఎం ఇంజినీరింగ్ కళాశాల, ఈసీఈ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న తిప్పలూరు ఉమామహేశ్వరి గారు జేఎన్‌టీయూఏ అనంతపురం విశ్వవిద్యాలయం నుండి ఇంటెలిజెంట్ ఆప్టిమైజేషన్ బేస్డ్ డీప్ లెర్నింగ్ ఆర్కిటెక్చర్ ఫర్ బ్రెస్ట్ క్యాన్సర్ డిటెక్షన్ యూజింగ్ 3డి మ్యామోగ్రామ్ ఇమేజెస్" అనే అంశంపై పరిశోధన చేసి డాక్టరేట్ పట్టాను పొందారు.ఉమామహేశ్వరి తమ పరిశోధనను విజయవంతంగా పూర్తి చేసి డాక్టరేట్ పట్టా సాధించడం పట్ల కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు మరియు విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన పరిశోధన పూర్తి చేయడంలో నిరంతరం ప్రోత్సాహం అందించిన కళాశాల కరస్పాండెంట్ నాని, ప్రిన్సిపాల్‌కి, ఈసీఈ విభాగ సహచర అధ్యాపకులకు, కళాశాల సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు టి. ఉమామహేశ్వరిని అభినందిస్తూ, ఆమె భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## ముమ్మరంగా ఓటర్ల పరిశీలన కార్యక్రమం



గాలివీడు. జూన్ 20. ప్రభాత వార్త గాలివీడు మండల వ్యాప్తంగా ముమ్మరంగా ఓటర్ల పరిశీలన కార్యక్రమం జరుగుతున్నది. మండల స్థాయి అధికారులైన ఎమ్మార్వో ఎండిఓల పర్యవేక్షణలో ప్రతి గ్రామంలో వీఆర్వోలు బిఎల్వోలు సర్ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. దాదాపుగా అన్ని గ్రామపంచాయతీలలో ఆయా ఓటర్ల దగ్గరికి ప్రత్యక్షంగా బిఎల్వోలు వెళ్లి వారికి ఓటర్లకు సంబంధించి పత్రాలను అందజేస్తున్నారు. ఉన్నతాధికారుల ఆదేశానుసారం ప్రభుత్వం నిర్ణయించిన విధానాల ప్రకారం ఓటర్ల లిస్టు పరిశీలిస్తున్నట్లు బిఎల్వోలు పేర్కొన్నారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### సహకార బ్యాంక్ ఛైర్మన్ చంద్రకుమార్‌రెడ్డి



కలికిరి, జూన్ 20, ప్రభాతవార్త: రాష్ట్రంలోని రైతుల సంక్షేమమే ధ్యేయంగా సీఎం నారా చంద్రబాబు నాయుడు పని చేస్తున్నారని కలికిరి సహకార బ్యాంక్ ఛైర్మన్ నల్లారి చంద్రకుమార్‌రెడ్డి అన్నారు. శనివారం కలికిరి కృషి విజ్ఞాన కేంద్రంలో 2026-27 అన్నదాత సుఖీభవ కార్యక్రమానికి ఛైర్మన్ నల్లారి చంద్రకుమార్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీలేరు నియోజకవర్గంలోని మండలాలకు సంబంధించి 57154 మంది రైతులకు అన్నదాత సుఖీభవ గ్రాంట్ ప్రభుత్వం మంజూరు చేయడం సంతోషమన్నారు. ఈ నిధులను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదే విధంగా పీలేరు నియోజకవర్గంలోని రైతుల సంక్షేమానికి పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టి కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. వాల్మీకిపురం ఏడీఏ నాగప్రసాద్ వ్యవసాయ శాఖ ద్వారా అమలువుతున్న పథకాల గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జంగం సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ వాసనూరి చంద్రశేఖర్, పీలేరు మార్కెట్ యార్డు ఛైర్మన్ రామ్మూర్తి, కలికిరి మార్కెట్ యార్డు ఛైర్మన్ మాలతి, కలికిరి మార్కెట్ యార్డు డైరెక్టర్లు శ్రీనివాస వర్మ, రాంబాబు, మండల టీడీపీ అధ్యక్షులు షాబుద్దీన్, టీడీపీ సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, సహదేవరెడ్డి, కలికిరి కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ డా.మంజుల, వ్యవసాయాధికారులు ఎం.హేమలత, రత్నమ్మ, ఎంఆర్ శ్రీనివాస్, రమాదేవి, ఏఈవోలు ఇంద్ర, రాజేష్, రమేష్, ఎంపీఈవో మాధవీ తదితరులు పాల్గొన్నారు.

**ఇంటి పేరు మార్పు**

సద్దల స్వర్ణలత తండ్రి సద్దల వెంకటరమణ ఇంటి నెంబర్: 1935 ఇందిరమ్మ కాలనీ, కాకుల రామ్‌వారిపల్లి పంచాయతీ, దొడ్డి పల్లి, పీలేరు (మం) అన్నమయ్య (జిల్లా), ఏ.పీ., మా కుమార్తె ప్రభుత్వం వారు జారీ చేసిన ఆధార్ కార్డు నందు రీతు మహేశ్వర్‌రెడ్డిగా నెం: 309502465558 ఆధార్ కార్డు ఇచ్చియున్నారు ప్రభుత్వం వారు హాస్పిటల్‌లో ఇచ్చిన బర్త్ సర్టిఫికెట్ ప్రకారం గుర్రం రితిక రెడ్డిగా ఉన్నది కావున ఆధార్ నందు మార్చుకొనుటకు అవకాశం కల్పించగలరు.

**పాస్‌పోర్టు పోయినది**

పోలిరెడ్డి దీపిక భర్త శరవణ కుమార్ D/no-75A మన్నేవారి పల్లి (విలేజ్) ఆరికల (పోస్ట్) రామసముద్రం (మం) అన్న మయ్య (జిల్లా)ఏపీ., నా పాస్‌పోర్టు పోయినది నెం: V1946246 ఎక్కడ వెతికినైనా దొరకలేదు దొరికిన వారు పై అడ్రస్‌కి తెలియ జేయగలరు.

# ఆరోగ్యకర జీవనానికి యోగా ఎంతో అవసరం

### పూలంగళ్ల వద్ద యోగాంధ్ర 2026 కార్యక్రమం

**పులివెందుల, జూన్ 20, ప్రభాతవార్త :**
యోగాంధ్ర 2026 కార్యక్రమంలో భాగంగా పులివెందుల పట్టణంలోని స్థానిక పూలంగళ్ల వద్ద శనివారం ఉదయం యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ చిన్నయ్య, మున్సిపల్ కమిషనర్ మునికుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, యోగా సాధకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా యోగా గురువు వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ.. మనిషి శారీరక, మానసిక ఆరోగ్యానికి యోగా ఎంతో దోహదపడు తుందని తెలిపారు. నిత్య జీవితంలో యోగాను భాగం చేసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవచ్చని పేర్కొన్నారు. యోగా వల్ల కలిగే ప్రయోజనాలు, దాని విశిష్టత, మనిషి మనుగడలో యోగా అవసరాన్ని వివరించారు. అనంతరం యోగా గురువు ఆధ్వర్యంలో హాజరైన సాధకులకు వివిధ యోగాసనాలను వేయించి వాటి ప్రాముఖ్యతను వివరించారు. శ్వాస నియంత్రణ, శరీర సమతుల్యత, మానసిక ప్రశాంతతకు యోగా ఎంతో ఉపయోగపడుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో పులివెందుల మున్సిపల్ సిబ్బంది, యోగా సాధకులు పాల్గొని యోగా సాధన చేశారు.


యోగా చేస్తున్న మున్సిపల్ సిబ్బంది రెవిన్యూ సిబ్బంది తదితరులు

## గంజాయి నార్కోటిక్ డ్రగ్స్‌లపై విద్యార్థులకు అవగాహన



**సిద్ధవటం జూన్ 20 ప్రభాతవార్త**
సిద్ధవటం ప్రొహిబిషన్ ఎక్సైజ్ పరిధిలోని సిద్ధవటం అట్లూరు, ఒంటిమిట్ట, మండలాల్లో అక్రమ మద్యం విక్రయిస్తే చర్యలు తప్పవని ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ హెచ్చరించారు మండల కేంద్రమైన సిద్ధవటం ప్రొహిబిషన్ ఎక్సైజ్ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు 4 రోజుల ప్రత్యేక కార్యచరణల ప్రణాళికలో గ్రామాల్లో అక్రమమద్యం గంజాయి నార్కోటిక్ డ్రగ్స్ విస్తృత దాడులు జరపడమైనది అందులో భాగంగా సిద్ధవటం మండలంలోని మూలపల్లి జ్యోతి ఒంటిమిట్ట మండలంలోని చిన్న కొత్తపల్లి గ్రామాలలో అక్రమ మద్యం విక్రయిస్తున్నట్లు సమాచారం రావడంతో దాడులు నిర్వహించి ముగ్గురు విక్రయ దారులను అరెస్టు చేశామని వారి వద్ద 18 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నామని వాటి విలువ 1800 రూ అవుతుంది అని తెలిపారు అదేవిధంగా బహిరంగ ప్రదేశాలలో మద్యం త్రాగుతున్న ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగింది అని తెలిపారు అనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గంజాయి నార్కోటిక్ డ్రగ్స్ వల్ల కలిగే దుష్ఫలితాల పై అవగాహన సదస్సు ఏర్పాటుచేసి విద్యార్థులకు వివరించడమైనది అని ఎక్సైజ్ సీఐ రాజశేఖర్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్ఐ నారాయణ సిబ్బంది పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కేసులు నమోదు

### మైదుకూరు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ధీరజ్ రెడ్డి,

**మైదుకూరు, జూన్ 20, ప్రభాతవార్త:**
లైసెన్సు పొందిన పర్మిట్ రూమ్‌లలో కాకుండా వైన్ షాపుల పరిసర ప్రాంతాల్లో, వైన్ షాపుల ఎదుట లేదా సమీప ప్రాంతాల్లో మద్యం సేవించడం, అలాగే బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం చేయడం చట్టరీత్యా నేరమని మైదుకూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఎస్. ధీరజ్ రెడ్డి హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ పట్టుబడిన వారిపై వెంటనే కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ప్రజలు చట్టాన్ని గౌరవించి బహిరంగ ప్రదేశాల్లో మద్యపానానికి దూరంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా మైదుకూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఇప్పటి వరకు 12 బెల్ట్ షాప్ కేసులు, 38 ఓపెన్ డ్రింకింగ్ కేసులు నమోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ ధీరజ్ రెడ్డి వెల్లడించారు.

## దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి

### మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి సంపత్..



**కడప కార్పొరేషన్, జూన్ 20 ప్రభాతవార్త:**
దళిత క్రైస్తవులకు ఎస్సి హోదా కల్పించాలని మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు నల్లి రాజేష్ వర్గం అయినా రాష్ట్ర కార్యదర్శి సంపత్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం కడపలో మాల మహానాడు కడప జిల్లా అధ్యక్షులుగా జక్కుల కిరణ్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మీడియా సంపత్ కుమార్ మాట్లాడుతూ క్రిస్టియన్ అనేది కేవలం మతమేనన్నారు. దీన్నిస్వీకరిస్తే బిసిసి అవుతుందన్నారు. బిసిలే రిజర్వేషన్లు కల్పించాలని ధర్నాలు చేయడం చూస్తున్నామని, మరి వీరికి ఏవిధంగా వర్తిస్తాయన్నారు. అనంతరం కడప జిల్లా అధ్యక్షులుగా జక్కుల కిరణ్ మాట్లాడుత దళితుల కోసం తమ వంతు సహాయ సహకారాలు అందిస్తానని అలాగే రాష్ట్ర అధ్యక్షుల నల్లి రాజేష్ కు రాష్ట్ర కార్యదర్శి సంపత్ కుమార్ కు ధన్యవాదాలు తెలిపారు. దళిత క్రైస్తవులను ఎస్సి హోదా కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విజయ్ రాజు, యోహాన్, కిషోర్, చాటుకొండ విజయ్ పాల్గొన్నారు.

## యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే వివరాలను పరిశీలించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి..

**కడప కార్పొరేషన్ జూన్ 20 ప్రభాతవార్త:**
యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే (యు ఎఫ్ ఎస్)కు సంబంధించిన పూర్తి వివరాలను కడప నగరపాలక సంస్థ సంబంధిత వార్డు సచియాలలో ప్రజల పరిశీలనార్థం ప్రదర్శించడమైనదని కమిషనర్ భావన ఒక ప్రకటనలో తెలిపారు. కడప నగర ప్రజలందరూ తమ తమ వార్డు సచివాలయాలను సందర్శించి, తమ కుటుంబానికి సంబంధించిన వివరాలు సరైనవిగా నమోదు అయ్యాయో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని కోరారు. ఏవైనా పొరపాట్లను గుర్తిస్తే, వెంటనే ఆ సచివాలయంనకు సంబంధించిన డేటా ప్రాసెసింగ్ కార్యదర్శి కి సంబంధిత దరఖాస్తులను ఈ నెల తేదీ: 24వ తేదీ బుధవారం లోపల, ఇచ్చి గ్రీవెన్స్ చేసుకోవలేనని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల మేరకు కల్పించిన ఈ అవకాశాన్ని నగర ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని, తమ కుటుంబ వివరాలను కరెక్టుగా నమోదు అయ్యేలా చూసుకోవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

## మహిళల రక్షణే పోలీసుల ప్రథమ కర్తవ్యం

**బద్వేల్, జూన్ 20, ప్రభాతవార్త**
మహిళల సాధికారత, భద్రతపై అవగాహన కల్పించేందుకు బద్వేల్ మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. మెప్మా అధికారుల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బద్వేల్ అర్బన్ ఇన్స్పెక్టర్ బి. రామకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని మహిళలకు చట్టపరమైన రక్షణలు, అత్యవసర సేవలు, సైబర్ భద్రత అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల భద్రతకు పోలీసులు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, మెప్మా అధికారులు, ఆర్పీలు, మహిళా సంఘాల ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.




## వాహనం ఢీకొని గర్భంతో ఉన్న బర్రె మృతి

**ముద్దనూరు, జూన్ 20 ప్రభాతవార్త**
మండలంలోని చెన్నారెడ్డిపల్లె గ్రామ సమీపంలో తాడిపత్రి-కడప జాతీయ రహదారిపై శనివారం గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో గర్భంతో ఉన్న ఒక బర్రె మృతి చెందింది. స్థానికుల వివరాల ప్రకారం, ఫైర్ స్టేషన్ సమీపంలోని జాతీయ రహదారిపై సంచరిస్తున్న బర్రెను గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. మృతి చెందిన బర్రె ముద్దనూరు మండలం యామవరం గ్రామానికి చెందిన మంత్రాల లక్ష్మి రంగయ్యదిగా గుర్తించారు. ప్రమాదానికి కారణమైన వాహనం ఏదన్నది ఇంకా తెలియరాలేదు.

## విజిలెన్స్ అధికారుల తనిఖీలు

**మైదుకూరు, జూన్ 20, ప్రభాతవార్త:**



కడప ఆర్‌వీఈఓ ఆదేశాల మేరకు శనివారం మైదుకూరు మండలం వనిపెంట గ్రామంలోని ఎరువుల దుకాణాలపై విజిలెన్స్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రేడర్స్ పెస్టిసైడ్స్ దుకాణాలను పరిశీలించి, ఎరువుల లైసెన్సులు, బిల్ బుక్స్, ఇన్వాయిసులను తనిఖీ చేశారు. దుకాణంలో అక్రమంగా నిల్వ ఉంచిన 159 బస్తాల యూరియా, 40 బస్తాల 10:26:26 ఎరువును గుర్తించి జప్తు చేశారు. వీటి విలువ రూ. 98,294గా అధికారులు తెలిపారు. లైసెన్సులో పొందుపరచని గోదాములో నిల్వ ఉంచిన రూ.48,818 విలువైన 123 బస్తాల యూరియా, 9 బస్తాల 8:21:21 ఎరువులను జప్తు చేశారు. ఎరువులను అక్రమంగా నిల్వ ఉంచడం, అధిక ధరలకు విక్రయించడం లేదా సరైన గుర్తింపు లేకుండా కొనుగోలు చేయడం వంటి చర్యలకు పాల్పడే డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని విజిలెన్స్ అధికారులు హెచ్చరించారు. ఈ తనిఖీలలో మండల వ్యవసాయ అధికారి ఎస్. శివశంకర్ రెడ్డి, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు జి. లక్ష్మణ్ కుమార్, ఏ. హరినారాయణ పాల్గొన్నారు.

## గుండెపోటుతో రైతు మృతి

**బ్రహ్మంగారిమఠం జూన్ 20 ప్రభాతవార్త**
మండలంలోని చౌదరి వారిపల్లి గ్రామానికి చెందిన అన్నపురెడ్డి రామిరెడ్డి 54 పొలంలో గుండెపోటుతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపారు. వివరాలే కెళితే రామిరెడ్డి తన వ్యవసాయ పొలంలో నారుమడిని సిద్ధం చేసుకునేందుకు వెళ్లాడు. ఈ క్రమంలో ఆయనకు అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో పొలంలోనే కుప్పకూలి మృతి చెందినట్లు తెలుస్తోంది. ఓ మహిళ ఆయనను గమనించి గ్రామస్తులకు సమాచారం అందించారు. వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న గ్రామస్తులు రామిరెడ్డి మృతదేహాన్ని ఆయన నివాసానికి తరలించారు.

### రిపేర్ల పేరుతో బద్వేల్

## సబ్ జైలును మూసివేయడం సరైంది కాదు

**బద్వేల్, జూన్ 20, ప్రభాతవార్త**




రిపేర్ల పేరుతో బద్వేల్ సబ్ జైలును మూసివేయడం సరైంది కాదని, మూసివేత ఉత్తర్వులను వెనక్కి తీసుకుని యథావిధిగా కొనసాగించేలా చర్యలు చేపట్టాలని సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీ జిల్లా స్టాండింగ్ కమిటీ సభ్యులు ఎస్. చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని భగత్‌సింగ్ నగర్‌లో ఉన్న పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దశాబ్దాల చరిత్ర కలిగిన బద్వేల్ సబ్ జైలును రిపేర్ల పేరుతో మూసివేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం ఆందోళన కలిగించే విషయమన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు ఈశ్వర్, పోతురాజు రమణ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ

**వేంపల్లె: జూన్ 20 ప్రభాతవార్త**



మండలంలోని చింతలమడుగు పల్లెలోని రెండు అంగన్‌వాడీ కేంద్రాలను శ్రీ వృషభాచలేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ పీవీ. రమణ సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రాల్లో చిన్నారులకు అందుతున్న పోషకాహారం, మౌలిక వసతులు, పరిశుభ్రతను పరిశీలించారు. అంగన్‌వాడీ సిబ్బందితో మాట్లాడి కేంద్రాల నిర్వహణ, ఎదురవుతున్న సమస్యలు, అవసరమైన సదుపాయాలపై వివరాలు తెలుసుకున్నారు. చిన్నారులకు నాణ్యమైన పోషకాహారం, విద్య అందేలా కృషి చేయాలని సిబ్బందికి సూచించారు. అనంతరం చిన్నారులతో ఆప్యాయంగా ముచ్చటించి వారి ఆరోగ్యం, చదువుపై ఆసక్తి, రోజువారీ కార్యకలాపాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు స్వర్ణలత, భాగ్యలక్ష్మి, అంగన్‌వాడీ ఆయా తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ

**కలసపాడు, జూన్ 20 ప్రభాతవార్త:**
మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, పుల్లారెడ్డిపల్లి లో చదువుతున్న 73 మంది విద్యార్థులకు కలసపాడు గ్రామ వాస్తవ్యులు కుమ్మరి సుమన్ కుమార్ ధర్మపత్ని రాజేశ్వరి 6,200 రూపాయలు విలువైన పలకలు, ప్యాడ్స్, పెన్నులు, పెన్సిల్లు, ఎరేజర్లు, మెండర్లు మొదలగు విద్యా సామాగ్రిని పంపిణీ చేశారు. వీరి తరపున రాజేశ్వరి అన్న అయిన కల్లూరి శివకుమార్ ఈ విద్యా సామాగ్రిని విద్యార్థులకు అందజేశారు. ఈ విధంగా విద్యాసామాగ్రిని అందజేసిన ఈ కుటుంబ సభ్యులకు పుల్లారెడ్డి పల్లె పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.రమాదేవి, ఉపాధ్యాయులు వై. నాగిరెడ్డి, ఎస్.వి. సత్యనారాయణ,కె.వి. భాస్కర్ రెడ్డి, బి. రాజేశ్వరి అభినందనలు, ధన్యవాదములు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం



**కలసపాడు, జూన్ 20 ప్రభాతవార్త:**
గోపవరపల్లె గ్రామంలో భక్తిశ్రద్ధల మధ్య జరుగుతున్న శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవంలో బద్వేల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యురాలు కె. విజయమ్మ, నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ కె. రితీష్ కుమార్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, గ్రామ పెద్దల ఆత్మీయ ఆహ్వానం మేరకు శనివారం ఈ వేడుకకు విచ్చేసిన వీరికి గ్రామంలో ఘన స్వాగతం లభించింది. అనంతరం ఆలయ అర్చకులు రమణయ్య స్వామి ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చారణల నడుమ జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో విజయమ్మ, రితేష్ రెడ్డి పాల్గొని స్వామివార్ల తీర్థప్రసాదాలు, ఆశీస్సులు స్వీకరించారు.

## విద్యార్థుల్లో యోగా ప్రాముఖ్యతపై అవగాహన



**వేంపల్లె: జూన్ 20 ప్రభాతవార్త**
అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న యోగాంధ్ర-2026 ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక పట్టణంలోని శ్రీ చైతన్య హైస్కూల్‌లో విద్యార్థులతో కలిసి యోగా ఆసనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ బండ్రెడ్డి చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ.. మనస్సు మరియు బుద్ధిని ఏకం చేసేది యోగ అని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను భాగం చేసుకోవడం ద్వారా శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండవచ్చని తెలిపారు. విద్యార్థులు యోగాను అలవర్చుకోవడం ద్వారా ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం, శారీరక దృఢత్వం పెంపొందించుకుని విద్యలో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చన్నారు. యోగా ద్వారా క్రమశిక్షణ, సానుకూల దృక్పథం, మానసిక ప్రశాంతత పెరుగుతాయని పేర్కొన్నారు. విద్యార్థులకు యోగా ప్రాముఖ్యతపై మరింత అవగాహన కల్పించి, నిరంతరం శిక్షణ అందించేందుకు పాఠశాల కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుష్మ ప్రత్యేక అతిథిగా పాల్గొని విద్యార్థులతో కలిసి యోగా ఆసనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, బీజేపీ మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు సౌభాగ్య, శ్రీ వృషభాచలేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు సునీల్ కుమార్, బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

## రెండేళ్ల పాలనలో అభివృద్ధి ఫలితాలు కనిపిస్తున్నాయి

**బద్వేల్, జూన్ 20, ప్రభాతవార్త ;**
రెండేళ్ల క్రితం ప్రజలు కూటమి ప్రభుత్వంపై ఉంచిన నమ్మకం నేడు అభివృద్ధి రూపంలో ఫలితాలను ఇస్తోందని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, టిడిపి ఇన్చార్జ్ రితేష్ రెడ్డిలు పేర్కొన్నారు. రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి దిశగా వేగంగా అడుగులు వేస్తుండగా, బద్వేల్ నియోజకవర్గం కూడా అభివృద్ధి వెలుగులతో ముందుకు సాగుతోందన్నారు. ప్రజల ఆశయాలను నెరవేర్చడమే లక్ష్యంగా, అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని వివరించారు. మౌలిక సదుపాయాల కల్పన, రహదారుల అభివృద్ధి, తాగునీటి సౌకర్యాలు, విద్యా మరియు వైద్య రంగాల బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. ప్రజల సహకారంతో మరింత అభివృద్ధిని సాధించే దిశగా కృషి కొనసాగుతుందని తెలిపారు.

## టీడీపీ కార్యకర్తకు ఆర్థిక సాయం..

**సుండుపల్లె, జూన్ 20,ప్రభాతవార్త :**
ప్రమాదవశాత్తు చేతికి గాయపడిన టీడీపీ కార్యకర్త సుధాకర్ ఆచారికి రూ.30 వేల ఆర్థిక సహాయాన్ని ఎన్ఆర్ఐలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సుగవాసి యువసేన అధ్యక్షుడు కంచన రెడ్డిశేఖర్, ఏపీ టీడీపీ కువైట్ అధ్యక్షుడు పఠాన్ ఖాదర్ ఖాన్, సుగవాసి సాయి కిరణ్, పద్మరాజు వేణురాజు, మనుబోతు సహదేవ్, ఆవుల నాగేంద్ర, పగడాల సుగుణ, కొండా మద్రి శ్రీహరి నాయుడు, ఖదురున్ జిలాన్ భాషా, అనీఫ్, చంద్రన్నతో పాటు పలువురు సభ్యులు సుధాకర్ ఆచారి నివాసానికి వెళ్లి ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

## ముగిసిన గరికపాటి ప్రవచనాలు

**ప్రొద్దుటూరు అర్బన్, జూన్ 20 ప్రభాతవార్త :**
పట్టణంలోని మెయిన్ బజార్ లోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి దేవస్థానం (అమ్మవారిశాల) నందు ఈ నెల 18, 19, 20వ తేదిలు అనగా గురు, శుక్ర, శని వారములలో పద్మశ్రీ పురష్కార గ్రహీత "బ్రహ్మశ్రీ" గరికపాటి నరసింహారావు యోగ వాసిష్టం గురించి శ్రీరామ చంద్రుని కి 13 సంవత్సరాల వయస్సులో వైరాగ్యము తటస్థించి నేను ఎవరు అని సందేహము కలిగి గురువులైన శ్రీ వశిష్ట మహర్షి ద్వారా మానవుడు సంసార భయము నుంచి వైదొలగి జీవన్ముక్తులగుటకు అడిగిన సందేహములే ఈ యోగ వాసిష్టము అని వివరించారు. ఈ కార్యక్రమముల యందు భక్తులు విరివిగా పాల్గొన్నారు. కాగా ఆర్యవైశ్య సభ వారు "బ్రహ్మశ్రీ" గరికపాటి నరసింహారావుని ఘనంగా సన్మానించారు. కావున ఈ కార్యక్రమము నందు ఆర్యవైశ్య సభ అధ్యక్షులు బుశెట్టి రాంమ్మోహన్ రావు, ఉపాధ్యక్షులు జొన్నలగడ్డ రవీంద్రబాబు, కార్యదర్శి మురికి నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శి మల్లెంకొండు ప్రతాప్, కోశాధికారి జాలాది పరమేశ్, మరియు కార్యవర్గ సభ్యులు పర్యవేక్షించి భక్తాదులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పర్యవేక్షణ చేశారు.

## అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ నిధుల పంపిణీ

**బద్వేల్, జూన్ 20, ప్రభాతవార్త**
2026,27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన తొలి విడత అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ ఆర్థిక సహాయ పంపిణీ కార్యక్రమం నియోజకవర్గంలోని అట్లూరు మండలం రెడ్డిపల్లి గ్రామంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ రెవెన్యూ డివిజనల్ అధికారి ఏ. చంద్రమోహన్, ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మరియు బద్వేల్ నియోజకవర్గ నాయకుడు మంచూరు సూర్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో రైతులతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్వహించిన నిధుల జమ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. అనంతరం మాట్లాడిన సూర్యనారాయణరెడ్డి రైతుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని, రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించి అధిక దిగుబడులు సాధించాలని, ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## రైతుల ఖాతాల్లో రూ.28.28 కోట్లు



**పులివెందుల, జూన్ 20 , ప్రభాత వార్త :**
పులివెందుల డివిజన్ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఇస్తా ఆడిటోరియంలో అన్నదాత సుఖీభవ - రైతన్న సేవలో మన మంచి ప్రభుత్వం" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి బీటెక్ రవి ముఖ్య అతిథిగా పాల్గొని రైతులకు సంబంధించిన పలు అంశాలపై మాట్లాడారు. ఈ సందర్భంగా పులివెందుల డివిజన్ పరిధిలోని లింగాల, వేముల, పులివెందుల, వేంపల్లి, చక్రాయపేట మండలాలకు చెందిన రైతులకు అన్నదాత సుఖీభవ పథకం కింద లబ్ధి చేకూరినట్లు అధికారులు వెల్లడించారు. మొత్తం 41,676 మంది రైతుల ఖాతాల్లో రూ.28.28 కోట్ల మేర నిధులు జమ అయినట్లు తెలిపారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని పిలుపునిచ్చిన ఆయన, రసాయన ఎరువుల వినియోగం తగ్గించి ఆరోగ్యకరమైన పంటల వైపు రైతులు అడుగులు వేయాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు ప్రభుత్వ సహకారం అందేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నూర్ బాషా సంఘం రాష్ట్ర చైర్మన్ ముక్తియర్, కడప జిల్లా గ్రంథాలయ చైర్మన్ భాను ప్రకాష్, పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ అమరనాథ్ యాదవ్, తుంగభద్ర ప్రాజెక్టు హైలెవల్ కమిటీ చైర్మన్ జోగిరెడ్డి, జనసేన నాయకుడు హరీష్, బీజేపీ నాయకులు నవీన్ కుమార్, వ్యవసాయ శాఖ అధికారులు, ఏఓలు, ఏఈఓలు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ



**ముద్దనూరు, జూన్ 20 ప్రభాతవార్త:**
స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ముద్దనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల అభివృద్ధి అధికారి రాధాకృష్ణవేణి, వైద్యాధికారి డాక్టర్ ఎస్. కరిష్మా ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య, ఆరోగ్య సిబ్బంది పరిశుభ్రత పాటించి ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ ఎం. శ్రీకాంత్, డాక్టర్ సూర్యకుమారి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వై. ప్రసాద్ యాదవ్, సురేంద్ర, శివగంగ, జగదీష్, జైకుమార్, ఇందిరమ్మ, సుకన్యతో పాటు మండల అభివృద్ధి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర నిర్వహణ

**సుండుపల్లె, జూన్ 20,ప్రభాతవార్త :**
మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు"స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర"లో భాగంగా మండల టి డి పి అధ్యక్షుడు చప్పిడి. రమేష్ నాయుడు ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యశాల పరిసరాల నందు పిచ్చిమొక్కలు,అధికంగా పెరిగి విషపురుగులు వచ్చే అవకాశము ఉందని ఆయనకు హాస్పిటల్ సిబ్బంది తెలియజేయగా, వెంటనే స్పందించి గ్రీన్ అంబాసిడర్లతో హాస్పిటల్ పరిసరాలను పరిశుభ్రం చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. అడిగిన వెంటనే స్పందించి సమస్య పరిష్కారం చేసిన ఆయనకు హాస్పిటల్ సిబ్బంది మరియు డాక్టర్స్ ధన్యవాదాలు తెలిపారు.

## అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ నిధులు



**ప్రొద్దుటూరు అర్బన్, జూన్ 20 ప్రభాతవార్త**
ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి శనివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ఆధ్వర్యంలో 2026,27 ఆర్థిక సంవత్సరానికి తొలి విడత అన్నదాత సుఖీభవ నిధుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ప్రొద్దుటూరు, రాజుపాలెం మండలాలకు చెందిన సుమారు 10,201 మంది రైతులకు గాను దాదాపు రూ.6,95,00,000 నిధులు మంజూరవగా, ఎమ్మెల్యే ఎంపీడీఓ కార్యాలయ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి మెగా చెక్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వాలకు, ప్రస్తుత కూటమి ప్రభుత్వానికి మధ్య రైతు సంక్షేమ అమలులో స్పష్టమైన తేడా ఉందని వ్యాఖ్యానించారు. రైతులకు నేరుగా, వేగంగా, పారదర్శకంగా సహాయం అందించడమే మా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అన్నదాత సుఖీభవ వంటి పథకాల ద్వారా రైతులకు సమయానికి ఆర్థిక మద్దతు అందుతోందని పేర్కొన్నారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాల అమలుపై వివరిస్తూ, ప్రధాని నరేంద్ర మోదీ మరియు ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు ప్రసంగాలను వినిపించారు. కార్యక్రమంలో అధికారులు, రైతులు పాల్గొని నిధుల విడుదలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏడి అనిత, ఏఓ వరహరి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పట్నం లక్ష్మణ్ కుమార్, రాజుపాలెం మండలం, ప్రొద్దుటూరు మండలం రైతులు పాల్గొన్నారు.

## రైతుల ఖాతాల్లోకి రూ.4 కోట్ల 9 లక్షలు నిధులు

**రాజుపాలెం, జూన్ 20, ప్రభాతవార్త.**
మండల పరిధిలోని 11372 మంది రైతులకు అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ నిధులు రూ. 4కోట్ల 9లక్షలునిధులను ప్రభుత్వం శనివారం విడుదల చేసినట్లు వ్యవసాయ శాఖ అధికారి శివరామ కృష్ణారెడ్డి తెలిపారు. అన్నదాత సుఖీభవ కింద 6051 మంది రైతుల ఖాతాల్లోకి రూ.5000లు చొప్పున రూ. 3 కోట్ల 9 లక్షల రూపాయలు, పిఎం కిసాన్ నిధులు 5321 మంది రైతులకు రూ. 2000లు రైతుల ఖాతాల్లోకి రూ. 1కోటి 6 లక్షల రూపాయలు నిధులు రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు ఆయన తెలిపారు. రైతులు పంట సాగుకు పెట్టుబడి సహాయంగా ఈ నిధులు ప్రభుత్వం రైతులకు అందించినట్లు తెలుపుతూ రైతులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకొని వ్యవసాయంలో ముందుకు సాగాలని తెలిపారు.

## ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దాలి

**దువ్వూరు, జూన్ 20, ప్రభాతవార్త:**



మండల కేంద్రమైన దువ్వూరును ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దాలని దువ్వూరు పంచాయతీ ప్రత్యేక అధికారి, ఎంపీడీవో సుబ్బారెడ్డి అన్నారు. శనివారం దువ్వూరు గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ తమ పనికిరాని వస్తువులను ఇళ్లలో నిల్వ చేసుకొని వాటిని స్వచ్ఛ రథం పతి ఇంటికి వస్తుందని వారికి ఇవ్వాలన్నారు. వారికి ఇస్తే తగు మోతాదులో డబ్బు కానీ వస్తువులు కానీ అందజేస్తారని ఈ విషయాన్ని గమనించి వినియోగించుకోవాలన్నారు. అలాగే పర్యావరణాన్ని కాపాడి భవిష్యత్తును రక్షించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కేంద్రమైన దువ్వూరు ప్రజలు, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, సత్యవాణి తదితరులు పాల్గొన్నారు.

## రెవిన్యూ దినోత్సవం సందర్బంగా విఆర్ఏలకు సన్మానం



సిద్దవటం జూన్ 20 ప్రభాతవార్త

రెవిన్యూ దినోత్సవాన్ని పురస్కరించుకొని వీఆర్ఏలకు సన్మానించినట్లు సిద్దవటం తహసీల్దార్ విజయ్ కుమార్ తెలిపారు. మండలకేంద్రమైన సిద్దవటం తహసీల్దార్ కార్యాలయంలో శనివారం రెవిన్యూ దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ రెవిన్యూ దినోత్సవం సందర్భంగా సీనియర్ వీఆర్ఏ లు బోడ వెంకట సుబ్బయ్య, మందారపు వెంకటసుబ్బయ్య లను పూలమాల వేసి శాలువతో సన్మానించామన్నారు. రెవిన్యూ శాఖ తోనే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. రెవిన్యూ సిబ్బందికి ప్రజా సమస్యలను పరిష్కరించాలని సూచించామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ మాధవిలత, ఆర్ఐ, ప్రసాద్, వీఆర్వోలు, వీఆర్ఏ లు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## కంటి శుక్లాల అపోహలపై అవగాహన

కడప కార్పొరేషన్ జూన్ 20 ప్రభాతవార్త:



సరియైన అవగాహన లేకపోవటం, సకాలంలో చికిత్స చేయించుకోక పోవటం వలన ప్రతి సంవత్సరం లక్షలాది మంది శుక్లాల వల్ల తమ దృష్టిని కోల్పోతున్నారన్నారనీ కంటి శుక్లాల నిపుణురాలు, ఎల్.వి. ప్రసాద్ నేత్ర వైద్య సంస్థ, రాజశేఖర్ రెడ్డి క్యాంపస్ నేత్ర వైద్య నిపుణులు డా. ఎస్. మోనిక రెడ్డి తెలిపారు. వృద్ధ వయసులో అంధత్వం శుక్లాల వలెనే సుమారు 60 నుంచి 80 శాతం సంభవిస్తున్నాయని తెలిపారు. సురక్షితమైన శస్త్రచికిత్స ద్వారా కంటి శుక్లాలను పూర్తిగా నయం చేయవచ్చు దృష్టిని కాపాడవచ్చునన్నారు. శనివారం కడప రాజశేఖర్ రెడ్డి ప్రాంగణం, ఎల్.వి. ప్రసాద్ నేత్ర వైద్య సంస్థ ఆధ్వర్యంలో కంటి శుక్లాలు తొలగించుకోవటంలో ప్రజలకు ఉన్న అపోహలను తొలగించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డా. ఎస్. మోనిక రెడ్డి మాట్లాడుతూ కంటి శుక్లాలను కరిగించే లేదా నయం చేసే కంటి చుక్కల మందులు (ఐ డ్రాప్స్ ) ఉన్నాయనే ప్రచారం పూర్తిగా అవాస్తవమని చెప్పారు. శుక్లాలు వృద్దాప్యంలో వచ్చే సమస్య అనేది అపోహని, ఇవి పుట్టుకతో కూడ రావచ్చును దీనిని కన్జెనిటల్ క్యాటరాక్ట్స్ అంటారు. ఆధునిక ఫాకో ఎమల్సిఫికేషన్ శస్త్రచికిత్స తో కంటిశుక్లాలు ఏ దశలో నైన సురక్షితంగా తొలగించవచ్చుననీ అన్నారు. కంటి శుక్లాల శస్త్రచికిత్స చిన్న 2 నుంచి 3 మిల్లీమీటర్ల కోతతో మసక బారిన లెన్స్ తొలగించి ఇంట్రాఓక్యులర్ లెన్స్ అమరుస్తారు. ఇదంతా కేవలం 30 నిముషాల వ్యవధిలో పూర్తవుతుందని చెప్పారు. 30 నిమిషాల వ్యవధిలోనే చూపు తిరిగి వస్తుందని, రోగులు ఎంత త్వరగా నేత్ర వైద్య నిపుణులను సంప్రదిస్తే.. స్పష్టమైన దృష్టితో జీవితాన్ని సాగించాగాలరని ఈ సందర్భంగా ఎల్ వీపీఈఐ డాక్టర్ మోనిక రెడ్డి తెలిపారు.

## ఘనంగా శ్రీ అగస్త్యేశ్వర స్వామి మహా కుంభాభిషేకం

### పాల్గొన్న కంచి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి



ప్రొద్దుటూరు అర్బన్, జూన్ 20, ప్రభాతవార్త :

పట్టణంలోని ప్రసిద్ధ శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలో ఐదు రోజులుగా నిర్వహించిన పాంచాహ్నిక దీక్షలు, యాగశాల కార్యక్రమాలు ఘనంగా ముగిశాయి. శ్రీ రాజరాజేశ్వరీ సమేత అగస్త్యేశ్వర స్వామి, శ్రీ అభయ వరద సీతా రామచంద్ర స్వామి వార్లకు శైవాగమ, పాంచరాత్రాగమ శాస్త్రోక్త విధానంలో మహా కుంభాభిషేకం నిర్వహించారు. కడప జిల్లాలోనే విశిష్టంగా నిర్వహించిన ఈ వేడుకల్లో 32 మంది వేద పండితులు పాల్గొని ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. చివరి రోజు గవ్యాంతర పూజలు, ప్రాయశ్చిత్త హోమాలు, మహా పూర్ణాహుతి అనంతరం కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి వారి చేతుల మీదుగా మహా కుంభాభిషేకం జరిగింది. అనంతరం స్వామి వారి అనుగ్రహ సందేశం, స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం, అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం దేవతామూర్తుల మిరవణి, నీరాజన సేవ, వేద స్వస్తి, ప్రసాద పంపిణీ కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. దేవస్థాన కార్యనిర్వహణాధికారి కె.వి. రమణ, ఆలయ చైర్మన్ వంగల నారాయణరెడ్డి, పాలకమండలి సభ్యుల పర్యవేక్షణలో కార్యక్రమాలు విజయవంతంగా జరిగాయి. వేలాది మంది భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. మహా కుంభాభిషేక వేడుకల్లో భాగంగా ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి శ్రీ అగస్త్యేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కంచి పీఠాధిపతి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి వారి ఆశీర్వాదాలు పొందారు. కార్యక్రమంలో మాజీ పట్టణ టిడిపి అధ్యక్షుడు ఈవి సుధాకర్ రెడ్డి, దేవస్థాన పాలకవర్గ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు. అదే కార్యక్రమంలో టిడిపి యువనాయకుడు నంద్యాల కొండారెడ్డి కూడా పాల్గొని శ్రీ అగస్త్యేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. కంచి పీఠాధిపతి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి వారి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ సభ్యుడు తోట మహేశ్వర రెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్, నంద్యాల హరినాథ్ రెడ్డి, అయ్యవారిపల్లె శివరాం తదితరులు హాజరయ్యారు.

### స్వచ్ఛ ఆంధ్రస్వచ్ఛ దివస్ సాధనకు

## సమిష్టి కృషి చేద్దాం



తంబళ్లపల్లె జూన్ 20 ప్రభాతవార్త :

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్రస్వచ్ఛ దివ స్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిలబడానికి సమిష్టి కృషి చేద్దామని ఎంపీడీవో ఉషా రాణి పిలుపునిచ్చారు. శనివారం ఎంపీడీవో ఆధ్వర్యంలో స్వచ్ఛంద స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు, అధికారులు తంబళ్లపల్లె పురవీధుల్లో భారీ అవగాహన ర్యాలీ చేపట్టారు. ఎంపీడీవో మాట్లాడుతూ పారిశుద్ధ్య పాటించి ప్లాస్టిక్ నిషేధం, పర్యావరణ పెంపుకు మొక్కలు నాటడం చేపట్టాలన్నారు. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని తూచా తప్పకుండా నిర్వహించి అందరికి ఆదర్శ ప్రాయంగా నిలబడాలని అందరి చేత ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు త్యాగరాజు, నాగ సుబ్బరాయుడు, డిప్యూటీ ఎంపీడీవోలు ఎంవి ప్రసాద్, మారుతీకుమార్,ఏపిఎం గంగాధర్,ఏపిఓ అంజనప్ప, బిఐఎ ప్రిన్సిపల్ నాగరాజు, లైన్ ఇన్స్పెక్టర్ భాస్కర్, హెచ్ ఎం రెడ్డప్ప రెడ్డి, సీనీలు కత్తి నరసింహులు, రమణ, కార్యదర్శి శ్రీనివాసరావు, సోమశేఖర్ రెడ్డి, పద్మావతి, భాస్కర్ విద్యార్థులు పాల్గొన్నారు.

## కళాశాల ప్రాంగణ శుభ్రత అందరి బాధ్యత




బద్వేలు ,జూన్ 20, ప్రభాతవార్త

శ్రీ బిజివేముల వీరారెడ్డి డిగ్రీ కళాశాలలో స్వర్ణాంధ్రస్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ఎన్ ఎ ఎస్ ఎ నోడల్ అధికారి సి.హెచ్. ఈశ్వరయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ కళాశాల ప్రాంగణం, తరగతి గదులు, మరుగుదొడ్ల పరిశుభ్రంగా ఉండడం సిబ్బంది, విద్యార్థులందరి బాధ్యత అని పేర్కొన్నారు. పరిశుభ్రత కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొని అపరిశుభ్రత వల్ల కలిగే వ్యాధుల నుంచి తమను తాము రక్షించుకోవాలని సూచించారు. నోడల్ అధికారి సి.హెచ్. ఈశ్వరయ్య మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పరిశుభ్రమైన వాతావరణాన్ని నెలకొల్పాలని తెలిపారు. నీటి పైపుల్లో లీకేజీలు ఉంటే వెంటనే మరమ్మతులు చేయించుకోవాలని, డ్రైనేజీ కాలువల్లో వృథా నీరు నిల్వ ఉండకుండా తరచూ శుభ్రపరచాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని కళాశాల ప్రాంగణాన్ని శుభ్రపరిచి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

### కూచివారిపల్లెలో

## స్వచ్ఛ ఆంధ్ర...స్వర్ణ ఆంధ్ర...

రాజంపేట, జూన్ 20 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో కూచివారిపల్లె పంచాయతీలో కూటమి నాయకులు స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ ఆంధ్ర, అంగన్వాడి కేంద్రం పరిశీలన కార్యక్రమాల్లో ముమ్మరంగా పాల్గొన్నారు. ప్లాస్టిక్‌ను నిషేదిద్దాం కార్యక్రమంలో కూచివారిపల్లి పంచాయతీ బి ఎస్ హాల్ ఏరియాలో రాజంపేట రూరల్ టీడీపీ మండల అధ్యక్షులు మేడికొండు రవికుమార్ నాయుడు ఆధ్వర్యంలో ఎంపీడీవో వరప్రసాద్, ఏపీవో, ఇతర అధికారులు బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు,సింగిల్ విండో చైర్మన్ మణినాయుడు,టీడీపీ సీనియర్ నాయకులు బాపనయ్య నాయుడు,కమ్మ సంఘం అధ్యక్షులు శివ నారాయణ చౌదరి,చెరువు సంఘం అధ్యక్షులు నాగినేని నాగేశ్వర్ నాయుడు,క్లస్టర్ ఇంచార్జి దగ్గుపాటి వెంకటేశ్వర్లు,దాసరి కళాధర్, కరణం శివశంకర్ నాయుడు, మేడికొండు వెంకటేష్, శ్రీనివాస రాజు, చల్లా సుధాకర్, దామోదర్ ఆచారి, షేక్ సిద్ధిక్, దామోదర్ ఆచారి, కూటమి నాయకులు,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే కూచివారిపల్లి పంచాయతీ దిగువ బసినాయుడు గారి పల్లె అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు నాణ్యమైన భోజనం పెడుతున్నారా లేదా అనే విషయాలను అధికారులతో కలిసి కూటమి నాయకులు పరిశీలించారు.



బిఎస్ హాల్ రోడ్డులో ప్రతిజ్ఞ చేస్తున్న కూటమినేతలు

## పరిపాలనకు వెన్నుముక రెవెన్యూశాఖ

### జాయింట్ కలెక్టర్ శివనారాయణశర్మ

మదనపల్లె, జూన్ 20 ప్రభాతవార్త :



మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్

పరిపాలనకు వెన్నుముకలాంటి వారు రెవెన్యూ ఉద్యోగులని జాయింట్ కలెక్టర్ శివనారాయణశర్మ తెలిపారు. శనివారం మదనపల్లె కలెక్టర్ కార్యాలయంలోని పిజిఆర్ఎస్ సమావేశపు మందిరంలో నిర్వహించిన రెవెన్యూ డే కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈసందర్భంగా జాయింట్‌కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూశాఖ మనిషి పుట్టుకనుంచి మరణం వరకు ప్రతి అంశంలోనూ ముడిపడి ఉంటుందన్నారు. రెవెన్యూశాఖ ప్రజల జీవితాలతో ప్రత్యక్ష సంబంధం కలిగిన శాఖ అన్నారు. ప్రజలు నుంచి వచ్చే సమస్యలను సత్వరమే పరిష్కరించి ప్రభుత్వంపై నమ్మకాన్ని పొందించేలా రెవెన్యూ సిబ్బంది పనిచేయాలన్నారు. టెక్నాలజి వినియోగంతో సేవలను మరింత వేగవంతం చేయాలన్నారు. ప్రతి ఫైల్ వెనుక ఒక కుటుంబం, ఒక జీవితం ఉంటుందని భావించి బాధ్యతగా విధులు నిర్వహించాలన్నారు. ప్రజలు కార్యాలయాలకు వచ్చినపుడు మర్యాదపూర్వకంగా స్పందించి వారికి సరైన మార్గనిర్దేశికం చేయాలన్నారు. రెవెన్యూశాఖ అన్నిశాఖలకు తల్లిలాంటిదన్నారు. డిఆర్ఓ చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ రెవెన్యూశాఖ చారిత్రాత్మకమైనదిగా, ప్రజలకు అత్యంత చేరువైన శాఖ అన్నారు. రాజుల కాలం నుంచి నేటి వరకు భూపరిపాలన, ప్రజాసేవలో కీలకపాత్ర పోషిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ నాగభూషణం, జిల్లా రెవెన్యూ అధ్యక్షులు నరసింహాకుమార్, కార్యదర్శి బాబ్జి, ఫణికుమార్, రాజేష్, సిసి నవీన్, సయ్యద్‌అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

### విద్యుత్ వినియోగదారులు బిల్లులను

## డిజిటల్ పద్ధతిలోనే చెల్లించాలి




అవగాహన కల్పిస్తున్న విద్యుత్ శాఖ అధికారులు

లక్కిరెడ్డిపల్లి: జూన్ 20 ప్రభాత వార్త

ప్రతి ఒక్క విద్యుత్ వినియోగదారుడు విద్యుత్ బిల్లులను నగదు రూపంలో కాకుండా డిజిటల్ పద్ధతిలోనే చెల్లించాలని జూనియర్ అకౌంట్స్ అధికారి లక్ష్మయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన బిల్లులను డిజిటల్ పద్ధతిలో చెల్లించే అవగాహన పోస్టరను సదరు కార్యాలయం నందు ఆవిష్కరించారు. కార్యాలయంకు వచ్చిన విద్యుత్ వినియోగదారులకు మొబైల్ ద్వారా డిజిటల్ అవగాహన కల్పించారు. బిల్లులను విద్యుత్ అధికారిక యాప్ ద్వారా కానీ, వెబ్ సైట్ ద్వారా కానీ బిల్లుపై ఉన్న క్యూఆర్ కోడు ద్వారా గాని, యూపీఐ యాప్‌ల ద్వారా గాని విద్యుత్ బిల్లులను ఇంటి వద్ద నుంచి అయినా చెల్లించవచ్చని తెలియజేశారు. విద్యుత్ బిల్లు వచ్చిన రోజు నుండి 14 రోజుల లోపల బిల్లు చెల్లించినచో ఎటువంటి అదనపు రుసుము ఉండదు. ఇది ప్రతి ఒక్క విద్యుత్ వినియోగదారుడు గమనించవలెనన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ ఏ. లక్షుమయ్య, సీనియర్ అసిస్టెంట్లు ఎస్.ఖాదర్ వలీ, పి చరణ్, జూనియర్ అసిస్టెంట్ జాహ్నవి, శివయ్య, సుబ్బారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, లైన్ మెన్ .వేణు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

రాయచోటి జూన్ 20 ప్రభాతవార్త



అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలోని సాయి శుభ కళ్యాణమండలంలో శనివారం నిర్వహించిన అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ కార్యక్రమంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, కలెక్టర్ నిశాంత్ కుమార్, తెలుగుదేశం పార్టీ అబ్జర్వర్ అన్నా అనిత యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రైతు సంక్షేమం మరియు వ్యవసాయ అభివృద్ధి కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.అన్నదాత సుఖీభవ పథకం కింద 51,013 మంది రైతులకు సంవత్సరానికి ..20,000 చొప్పున ఆర్థిక సహాయం అందిస్తూ సుమారు ..102.03 కోట్ల వార్షిక భరోసా కల్పిస్తున్నాం అన్నారు.దీపం ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం ద్వారా 34,521 కుటుంబాలకు లబ్ధి చేకూరగా, 2,56,359 ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేసి ..20.49 కోట్ల ఆర్థిక సహాయం అందించాం అన్నారు.తల్లికి వందనం పథకం ద్వారా 76,442 మంది విద్యార్థులు, 52,047 మంది తల్లులు లబ్ధి పొందుతున్నారన్నారు. ఎన్టీఆర్ భరోసా పథకం కింద 37,555 మంది లబ్ధిదారులకు ప్రతి నెలా సామాజిక భద్రత పెన్షన్లు అందిస్తున్నాం అని తెలిపారు.395కు పైగా అభివృద్ధి పనులు చేపట్టి, సుమారు 210 కిలోమీటర్ల మేర రహదారులను అభివృద్ధి చేసి, 227 సీసీ రోడ్లు, 25 బీటీ రోడ్లు, 46 వంతెనలు, కల్వర్టులు, 11 డ్రైనేజీ పనులను పూర్తి చేశాం ఇందుకోసం ..107 కోట్లకు పైగా వ్యయం వెచ్చించామని తెలిపారు.1,190 ఇంటింటి నల్లా కనెక్షన్లు, 617 గ్రామాలు మరియు ఆవాసాలకు సురక్షిత తాగునీటి సదుపాయం కల్పించి, 70 వేల మందికి పైగా ప్రజలకు జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రయోజనం చేకూర్చాం అన్నారు. 3ఆసుపత్రులను అభివృద్ధి చేసి, 3 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేసి, 160 వైద్య పరికరాలను సమకూర్చి, 2,630 ఆరోగ్య శిబిరాల ద్వారా 64 వేల మందికి పైగా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాం అన్నారు.విద్యా రంగంలో 114 అదనపు తరగతి గదులు, 161 పాఠశాలల్లో తాగునీటి, మరుగుదొడ్ల సదుపాయాలు, 284 డిజిటల్ క్లాస్‌రూమ్‌లు ఏర్పాటు చేసి 10,409 మంది విద్యార్థులకు ప్రత్యక్ష ప్రయోజనం కల్పించాం అని తెలిపారు.6,475 గృహాలను మంజూరు చేసి, 3,583 గృహాలను పూర్తి చేసి, మరో 3,014 గృహాలను నిర్మాణ దశలో ఉన్నట్లు తెలిపారు.4,900కు పైగా స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేసి, 39 వేల మందికి పైగా మహిళలకు వివిధ జీవనోపాధి అవకాశాలు కల్పించడంతో పాటు మహిళా సంఘాలకు ..201 కోట్లకు పైగా రుణ సదుపాయాలు కల్పించాం అన్నారు. సూపర్ సిక్స్ హామీల అమలుతో పాటు యువత, మహిళలు, రైతులు, పేదల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలను నాయకులుగా తీర్చిదిద్దుతానని, పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ విజయోత్సవ సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త, అభిమానులకు మంత్రి మండిపల్లి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ ఫలాలను ప్రతి ఒక్క లబ్ధిదారునికి చేరే విధంగా సంబంధిత అధికారులను సమన్వయం చేసినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో రాయచోటి ఆర్డిఓ శ్రీనివాస్ రాయచోటి నియోజకవర్గ అబ్జర్వర్ అన్నా అనిత యాదవ్,ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## నీట్ పరీక్షలకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

ఎడ్యుకేషన్ జూన్ 20 ప్రభాతవార్త :

జిల్లాలో ఆదివారం నిర్వహించనున్న నీట్2026 (యూజీ) పరీక్షల కోసం పోలీసులు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ తెలిపారు. జిల్లాలోని 10 పరీక్షా కేంద్రాల్లో మొత్తం 3,148 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారు. పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5.15 గంటల వరకు జరగనుండగా, అభ్యర్థులు మధ్యాహ్నం 1.30 గంటలలోపు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. అన్ని కేంద్రాల్లో బయోమెట్రిక్ ధృవీకరణ, ఫ్రిస్కింగ్, సీసీటీవీ పర్యవేక్షణతో పాటు డ్రోన్ కెమెరాల ద్వారా నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొబైల్ ఫోన్లు, బ్లూటూత్ పరికరాలు, ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్లు, పుస్తకాలు తదితర నిషేధిత వస్తువులను కేంద్రాల్లోకి అనుమతించబోమని స్పష్టం చేశారు. పరీక్ష నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అభ్యర్థులు ఎలాంటి ఆందోళన చెందకుండా నిబంధనలు పాటిస్తూ ఆత్మవిశ్వాసంతో పరీక్ష రాయాలని ఎస్పీ సూచించారు.

## పోలీస్ స్టేషన్‌లో పరిశుభ్రత చర్యలు



ముద్దనూరు, జూన్ 20 (ప్రభాతవార్త):

స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగంగా ముద్దనూరు పోలీస్ స్టేషన్‌లో శనివారం ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాగేష్ బాబు ఆధ్వర్యంలో స్టేషన్ ఆవరణలో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి, చెత్తచెదారాన్ని తొలగించి పరిసరాలను శుభ్రపరిచారు. ఈ సందర్భంగా సీఐ నాగేష్ బాబు మాట్లాడుతూ పరిశుభ్రమైన పరిసరాలు ప్రజల ఆరోగ్యానికి ఎంతో అవసరమని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లు, కార్యాలయాలు, ప్రజా ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పరిశుభ్రత పట్ల ప్రతి ఒక్కరిలో బాధ్యతాభావం పెరిగినప్పుడే స్వచ్ఛమైన ఆంధ్రప్రదేశ్ లక్ష్యం సాకారమవుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ మధుసూదన్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొని స్టేషన్ పరిసరాలను శుభ్రపరిచారు. పరిశుభ్రత పరిరక్షణకు నిరంతరం కృషి చేయాలన్నారు.

## రైతుల సంక్షేమానికి భరోసా కిసాన్ సమ్మాన్ నిధి

వేంపల్లె:జూన్ 20 ప్రభాత వార్త

దేశంలోని రైతుల సంక్షేమానికి ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి, రాష్ట్ర ప్రభుత్వ అన్నదాత సుఖీభవ పథకాలు భరోసాగా నిలుస్తున్నాయని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ, జనసేన పార్టీ నాయకులు, రైతులతో కలిసి ప్రధాని నరేంద్రమోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం గాలి హరిప్రసాద్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి 23వ విడతగా రూ.2 వేలు, రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది తొలివిడతగా రూ.5 వేలు రైతుల ఖాతాల్లో జమ చేయనున్నట్లు తెలిపారు. అర్హత పొందిన రైతులందరికీ నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో నగదు జమ అవుతుందని అన్నారు. రైతులు పంటల సాగులో ఇబ్బందులు పడకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహాయ సహకారాలు అందిస్తున్నాయని, రైతులు ఈ పథకాలను సద్వినియోగం చేసుకుని ఖరీఫ్ పంటలను సాగు చేసుకోవాలని కోరారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వాలు కట్టుబడి పనిచేస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు లక్ష్మిరెడ్డి, రంగారెడ్డి, బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కె. రామచంద్రారెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పుష్పలత నాయక్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబోయిన రవియాదవ్, సురేష్, జనసేన పార్టీ నాయకులు దాసరి రవిశంకర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## టీకా కేంద్రం ఆకస్మిక తనిఖీ

పీలేరు జూన్ 20 ప్రభాతవార్త:



రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా అధికారి ఉషశ్రీ

స్థానిక మోడల్ కాలనీలో నిర్వహిస్తున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో మోడల్ కాలనీలో నిర్వహిస్తున్న సెషన్ను వ్యాధి నిరోధక టీకాల నిర్వహణ అధికారి ఉషశ్రీ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాలనాపరమైన మార్పులకు అనుగుణంగా నిర్వహించిన విధుల పూర్తి వివరాలు పై స్థాయి అధికారులు పర్యవేక్షణ నిమిత్తం నిర్దేశించిన యాప్ లో ఆన్లైన్ నమోదు చేయాలని జిల్లా అధికారులు ఉషశ్రీ డిఐఓ సిబ్బందికి సూచనలిచ్చారు. ప్రాథమిక ఆరోగ్య రక్షణలో బాగంగా శిశువులకు వేసే టీకాల వివరాలు వాటి ప్రయోజనాలు లబ్దిదారుడైన (శిశువు)పేరెంట్స్ కు తెలియాలని అప్పుడే మన ఆరోగ్య సేవాల్ని ప్రజలు గుర్తింపు,ఆదరణ లభ్యమవుతాయని ఉషశ్రీ అన్నారు. ప్రస్తుతం 05 పిల్లల ఆరోగ్య సంక్షేమానికి నిర్వహిస్తున్న "స్టాప్ డయేరియా" కార్యక్రమంలో, జింక్ మాత్ర మరియు ఓఆర్ఎస్ యొక్క ప్రాముఖ్యతను తల్లులకు మరింత ప్రచారము చేయాలని సూచించారు. కార్యక్రమంలో యంపిహెచ్ఇఓ. శ్రీవసు లు, ఏయన్‌యంలు అరుణ, నూర్జహాన్, సిహెచ్ఓ సోజన్య ఆశాలు పాల్గొన్నారు.

## ప్రతి అధికారి అంకిత భావంతో పనిచేయాలి

రాజుపాలెం, జూన్ 20, ప్రభాతవార్త.




రెవిన్యూ శాఖలో ఉన్న ప్రతి అధికారి ప్రజాసేవలో అంకితభావంతో పనిచేయాలని తాసిల్దార్ హరినాథ్ రెడ్డి తెలిపారు. మండల రెవెన్యూ కార్యాలయంలో శనివారం రెవిన్యూ దినోత్సవ సందర్భంగా రెవిన్యూ శాఖ అధికారులతో సమావేశమైన తాసిల్దార్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వమునకు వారధిగా పని చేసే ప్రతి రెవిన్యూ అధికారి సేవాభావంతో వారికున్న అధికార పరిధిలో ప్రజాసేవ చేయాలని తెలిపారు. సమాజంలో రెవిన్యూ శాఖకు ఉన్న ప్రాధాన్యత ఎంత ఉన్నదో తెలుపుతూ ప్రాముఖ్యత అంతే ఉన్నదని, అధికారులకు ఉన్న విధివిధానాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ. హుస్సేన్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ మస్తాన్ వలి, రెవిన్యూ శాఖలో ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు

## భీమవరం బుల్స్ పై తుంగ భద్ర వారియర్స్ దూకుడు

కడప స్పోర్ట్స్, జూన్ 20, ప్రభాతవార్త :

ఏపీఎల్-2026 సీజన్-5లో భాగంగా కడపలోని వైఎస్సార్ రాజారెడ్డి స్టేడియం వేదికగా జరిగిన నాల్గవ రోజు తొలి మ్యాచ్‌లో తుంగభద్ర వారియర్స్ జట్టు భీమవరం బుల్స్‌పై అద్భుత విజయాన్ని నమోదు చేసింది. బ్యాటింగ్, బౌలింగ్‌లో సమిష్టిగా రాణించిన వారియర్స్ 6 వికెట్ల తేడాతో బుల్స్‌ను చిత్తు చేసింది. టాస్ అనంతరం తొలుత బ్యాటింగ్‌కు దిగిన భీమవరం బుల్స్‌కు ఓపెనర్లు తగిన శుభారంభం ఇవ్వలేదు. జట్టు తరపున తోట విఘ్నేశ్వర సాయి శ్రావణ్ 32 బంతుల్లో 6 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 50 పరుగులు సాధించి ఆకట్టుకున్నాడు. మునీష్ వర్మ 21 బంతుల్లో 4 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 35 పరుగులు చేసి సహకరించాడు. అయితే గత మ్యాచ్‌లో సెంచరీతో మెరిసిన రేవంత్ రెడ్డి ఈసారి 15 బంతుల్లో 2 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 17 పరుగులకే పరిమితమయ్యాడు. తుంగభద్ర వారియర్స్ బౌలర్లలో సాయి చరణ్ 3 వికెట్లతో సత్తా చాటగా.. సౌరబ్ కుమార్ 2 వికెట్లు పడగొట్టాడు. స్టీఫెన్, మల్లికార్జున, దీపక్ చెరో వికెట్ సాధించారు. దీంతో భీమవరం బుల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 153 పరుగులు చేసింది. 154 పరుగుల విజయలక్ష్యం తో బరిలోకి దిగిన తుంగభద్ర వారియర్స్ ఆరంభం నుంచే దూకుడుగా ఆడింది. సి.ఆర్. జ్ఞానేశ్వర్ బ్యాట్‌తో విధ్వంసం సృష్టిస్తూ 56 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్సర్లతో అజేయంగా 75 పరుగులు సాధించాడు. కాకి సత్య సూర్య జయంత్ 33 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సర్లతో 46 పరుగులు చేసి విజయానికి బలమైన పునాది వేశాడు.మధ్యలో కొన్ని వికెట్లు కోల్పోయినా వారియర్స్ ఆటగాళ్లు ఒత్తిడికి గురికాకుండా లక్ష్యాన్ని చేరుకున్నారు. 18 ఓవర్లలోనే 4 వికెట్ల నష్టానికి 154 పరుగులు చేసి ఘన విజయాన్ని అందుకున్నారు. బుల్స్ బౌలర్లలో సీహెచ్ రవితేజ 3 వికెట్లు, యశ్వంత్ ఒక వికెట్ సాధించారు. ఆల్‌రౌండ్ ప్రదర్శనతో జట్టును విజయతీరాలకు చేర్చిన సి.ఆర్. జ్ఞానేశ్వర్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. రెండవ మ్యాచ్ లో కాకినాడ కింగ్స్ మరియు క్యాపిటల్ అమరావతి రాయల్స్ మధ్య మ్యాచ్ జరిగింది. కాకినాడ కింగ్స్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్నారు. మొదట బ్యాటింగ్ చేసిన కాకినాడ కింగ్స్ జట్టు 14 ఓవర్లు ముగిసేసరికి 143/ 4 పరుగులు సాధించింది. జట్టులో ఎమ్. అభిషేక్ 37 బంతుల్లో 57పరుగులతో రాణించగా యువన్ 0 పరుగులతో లేక్ హాజ్ 6 బంతుల్లో 4 పరుగులతో క్రీజులో ఉన్నారు.

